చైతన్యరథం

# వివేకాపై గొడ్డలి వేటుకు ఐదేళ్లు

# యూ కిల్డ్ బాబాయ్! అంటున్న ప్రజలు

- సీబీఐ విచారణ కోరి తర్వాత వద్దన్న జగన్
- విచారణకు అడుగడుగునా అడ్డంకులు
- అవినాష్ రెడ్డిని కాపాడేందుకు సకల ప్రయత్నాలు
- వివేకా హంతకులను ప్రజలే శిక్షించాలన్న సునీత
- నాడు చంద్రబాబే హంతకుడన్న జగన్
- నేడు 'జగన్! బాబాయ్‌ని నువ్వే చంపావు' అంటున్న ప్రజలు

వైఎస్ కుటుంబంలో ప్రముఖ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ వైఎస్ వివేకానందరెడ్డి దారుణ గొడ్డలి వేటుకు బలై నేటికి ఐదేళ్లు. ఆయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి స్వయాన తమ్ముడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సొంత బాబాయి. వైఎస్ఆర్‌కు అత్యంత ఆప్తుడు మరియు అత్యంత విశ్వసనీయుడు. పలుసార్లు శాసన సభ్యునిగా, లోక్ సభ సభ్యునిగా, మంత్రిగా పనిచేసిన వివేకానందరెడ్డి సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నాడు. ప్రముఖుడైన అటువంటి వ్యక్తి 2019, మార్చి 14 అర్ధ రాత్రి తరువాత (తెల్లవారితే మార్చి 15) పులివెందుల లోని స్వగృహంలో దారుణంగా హత్య చేయబడ్డారు.

### హూ కిల్డ్ బాబాయ్?

గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలను వెంటాడిన ప్రశ్న.. బాబాయ్ ని ఎవరు చంపారు? హూ కిల్డ్ బాబాయ్? వివేకా హత్య జరిగిన రోజున వెలువడిన జగన్మోహన్ రెడ్డి అవినీతి మానసపుత్రిక 'సాక్షి'లో 'నారాసుర రక్తచరిత్ర' అంటూ చంద్రబాబు చేతిలో గొడ్డలి పెట్టి హంతకుడు అన్నట్లుగా గత ఎన్నికలకు ముందు జగన్ బృందం దుష్ప్రచారం చేసి హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో భారీగా లబ్ధిపొందింది. అయితే.. ఈ గొడ్డలి వేటుకు సంబంధించిన కుట్ర, సూత్రధారులు, పాత్ర ధారులకు సంబంధించిన వాస్తవాలు సీబీఐ విచారణ చేపట్టినప్పటినుండి వెల్లడై రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేశాయి.

ప్రతి నేరానికి ఒక లక్ష్యముంటుంది. అదేంటో తెలుసుకోవటంపై నేర పరిశోధనలో మొదట దృష్టి కేంద్రీకరిస్తారు. వివేకా హత్య కేసు విచారణను చేపట్టి న సీబీఐ అదే పని చేసింది. వారి విచారణలో.. వైఎస్ కుటుంబ రాజకీయాలే వివేకా హత్యకు కారణభూత మని అభిప్రాయపడి, ఆ దిశగా సీబీఐ విచారణ వేగాన్ని పెంచింది. దాంతో తీగ లాగితే డొంకంతా కదిలినట్లు కుట్రకు సంబంధించిన భయంకరమైన వాస్తవాలు కుప్పలు తెప్పలుగా వెల్లడయ్యాయి. వివేకా హత్య కుట్ర లో సూత్రధారులు, పాత్రధారుల పట్ల రాష్ట్ర ప్రజల్లో ఒక స్పష్టమైన అవగాహన ఏర్పడింది.

### సీటు కోసమే వేటు

సీబీఐ విచారణలో పుంఖాను పుంఖాలుగా వెల్లడైన సమాచారం రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. జగన్మోహన్‌రెడ్డికి వరుసకు సోదరుడైన అవినాష్‌రెడ్డి రాజకీయ ఎదుగుదలకు వివేకానందరెడ్డి ప్రధాన అడ్డంకిగా మారుతున్నందున ఆయనను అడ్డు తప్పించాలన్న లక్ష్యంతో వివేకాపై గొడ్డలి వేటుకు పథక రచనకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడైంది. వైఎస్ఆర్ బతి కున్నంతకాలం ఆయన తరపున స్థానిక, జిల్లా రాజకీ యాన్ని వివేకా పర్యవేక్షించేవారు. వైఎస్ఆర్ మరణానం తరం వివేకానే పెద్దదిక్కయ్యారు. ఈ రాజకీయ పెత్త నాన్ని తమ చేతుల్లోకి తీసుకొని తమ రాజకీయ ఆధి పత్యానికి అడ్డు తొలగించుకోవాలని అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డితోపాటు ఇతరులు ప్రణాళిక వేసుకున్నారు.

2019 లోక్ సభ ఎన్నికల్లో అవినాష్ రెడ్డికి టికెట్ ఇవ్వటాన్ని వివేకా తీవ్రంగా వ్యతిరేకించారు. తనను రాజకీయంగా దెబ్బతీయటానికి 2017లో జరిగిన శాస నమండలి ఎన్నికల్లో అవినాష్‌రెడ్డి ఇతరులతో కలిసి తనను ఓడించారని వివేకా గట్టిగా విశ్వసించటంతో.. అవినాష్ అభ్యర్థిత్వాన్ని ఆయన తీవ్రంగా ప్రతిఘటించారు. అవినాష్‌రెడ్డి జగన్ కుటుంబానికి అత్యంత ఆత్మీయుడు.. అలా మొదలైంది.. జగనాసుర రక్త చరిత్ర!

సీబీఐ విచారణ వేగం పుంజుకోవడంతో డొంకంతా కదిలి వివేకా హత్యలో అవినాష్‌రెడ్డి ప్రధాన నింది తుడయ్యారు. ఆ క్షణం నుంచి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాత్ర పలు తీవ్ర అనుమానాలకు తెరతీసింది. అవినాష్ అరెస్టు కాకుండా చూసేందుకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేయని ప్రయత్నం లేదు. సీబీఐకి రాష్ట్ర పోలీసులు సహకరించకపోటం, విచారణ జరుపుతున్న సీబీఐ అధికారులపైనే కేసులు నమోదుచేయటం, కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయటానికి సీబీఐ బృందం వెళ్లినప్పుడు వైసీపీ మూకలు అడ్డుకున్న వైనం, పలు సాకులతో సీబీఐ విచారణలో జాప్యం, ఇత్యాధికాలు వివేకా హత్య సూత్రధారులు, పాత్రధారుల రూపురేఖల ను స్పష్టం చేశాయి.

### హంతకులను ప్రజలే శిక్షించాలి : సునీత

ముఖ్యమంత్రి జగన్ సొంత చెల్లెలు షర్మిల, బాబాయి వివేకా కూతురు డాక్టర్ సునీత హత్యకు సంబంధించిన పలు విషయాలు, అనుమానితులు, పాత్రధారులపై పలు సంచలనాత్మక విషయాలను సీబీఐకు తెలియజేసి,విచారణలో జరుగుతన్న జాప్యాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. ఫలితంగా.. జగన్‌రెడ్డి ఇద్దరు చెల్లెళ్లపై ఆయన బృందగణం నీచంగా వ్యక్తిగత దాడుల కు దిగజారారు. గత ఐదేళ్లుగా తన తండ్రి హత్యకు సంబంధించిన వాస్తవాలు వెల్లడై, నేరస్థులకు తగు శిక్షలుపడేలా చేసేందుకు వివేకాకూతురు సునీత చాలా పట్టుదలగా న్యాయపోరాటం చేస్తూ వచ్చారు. ఒక అడు గు ముందుకు.. రెండడుగులు వెనక్కు అన్నట్లుగా సాగుతున్న విచారణతో విసిగి వేసారి.. వివేకా హత్యపై చివరకు ప్రజల తీర్పును కోరారు. ఈ నెల ఒకటిన ఢిల్లీలో పత్రికా సమావేశం నిర్వహించి వివేకా హత్యకు దారితీసిన పరిస్థితులు, కుట్రకు సూత్రధారులు, పాత్ర ధారుల గురించి తన అభిప్రాయాలను వెల్లడించి.. ఇటువంటి ఘోరమైన నేరాలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా ఉండాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో వారిని ఓడించాలని చాలా స్పష్టంగా ప్రజలకు సునీత విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్రంలో రాజకీయ సంచలనాన్ని సృష్టించింది. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఇప్పటిదాకా సీబీఐ ఎందుకు విచారించలేదు అన్నట్లుగా ఆవిడ వ్యాఖ్యానించారు. అవినాష్ అరెస్టుఎందుకు జరగలేదని సునీత నిలదీశారు. దీంతో.. వివేకా హత్యలో సూత్రధారు లెవరో, పాత్రధారులెవరో డాక్టర్ సునీత సూచించారు.

### 'యూ కిల్డ్ బాబాయ్'

ఈ విధంగా పలు ఇబ్బందులు, సవాళ్ల మధ్య ఇప్పటివరకు సాగిన సీబీఐ విచారణతో వెల్లడైన సమా చారం, వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి పలు సంద ర్భాల్లో వ్యక్తం చేసిన అభిప్రాయాలు, తాజాగా ఢిల్లీలో పత్రికా సమావేశంలో ఆమెచేసిన వ్యాఖ్యలతో, అవినాష్ రెడ్డితో పాటు ఇతర నిందితులను రక్షించటానికి ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి చేసిన సకల ప్రయత్నాలు 'హూ కిల్డ్ బాబాయ్?' అన్న ప్రశ్నకు సమాధానంగా 'యూ కిల్డ్ బాబాయ్!' అంటూ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి జగ న్మోహన్‌రెడ్డి వైపు వేలు చూపుతున్నారు. వివేకానంద రెడ్డి హత్య స్పష్టంగా 'జగనాసుర రక్తచరిత్ర' అని ప్రజాభిప్రాయం.

### జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి

తన బాబాయ్ వివేకానందరెడ్డి హత్యకు గురైన 2019, మార్చి 15 వేకువజామున ముఖ్యమంత్రి తన స్వగృహంలో మేనిఫెస్టో సమావేశంలో ఉన్నారు. ఒక ఫోను రావడంతో ఆయన ఆ సమావేశాన్ని వీడి మేడ పైకి వెళ్లి 10 నిమిషాల్లో తిరిగి వచ్చి సమావేశంలో ఉన్న మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజేయ కల్లం, ఇతరులతో.. బాబాయ్ నో మోర్ (బాబాయ్ ఇకలేరు).. అని చాలా యథాలాపంగా చెప్పి తన రాజకీయ మేనిఫెస్టో సమావేశాన్ని కొనసాగించారు.

ఈ సమావేశం ముగిసిన కొంతసేపటికి జగన్‌రెడ్డి సొంత టీవీ 'సాక్షి' లో.. వివేకానందరెడ్డి గుండెపోటుతో మరణించారన్న వార్త బ్రేకింగ్ న్యూస్‌గా వేశారు. కొన్ని గంటల తరువాత ప్లేటు ఫిరాయించి వివేకా హత్యకు గురయ్యారని ప్రసారం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

1. వివేకా మరణం గురించి జగన్‌కు వేకువ జామున సమాచారం ఇచ్చినవారు దానికి కారణం ఏంచెప్పారు? గుండెపోటనా? గొడ్డలివేటనా?
2. కొన్ని గంటలపాటు వివేకా గుండెపోటుతో చనిపోయారని టీవీల్లో ప్రసారమైతే.. తనకు తెలియజేయబడిన కారణం గొడ్డలివేటైతే, టీవీ వార్తలను జగన్ ఎందుకు అడ్డుకోలేదు?
3. తనకు సమాచారం ఇచ్చినవారు గుండెపోటు వల్లనే వివేకా మరణించారని చెబితే.. దారుణ గొడ్డలివేటు వాస్తవం వెల్లడైన తరువాత.. తనను తప్పుదోవ పట్టించిన వారిపై జగన్‌రెడ్డి ఎటువంటి చర్యలు తీసుకున్నారు?
4. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి వివేకా హత్యలో అవి నాష్‌రెడ్డి పాత్రలేదన్న విశ్వాసం ఉంటే.. అది సీబీఐ విచారణలో వెల్లడైయ్యేటట్లు వ్యవహరించకుండా.. అందుకు భిన్నంగా అవినాష్‌రెడ్డి అరెస్టును అడ్డు కునేందుకు ఎందుకు విశ్వప్రయత్నం చేశారు?
5. ప్రతిపక్ష నాయకునిగా వివేకా హత్య కేసులో సీబీఐ విచారణను డిమాండ్ చేసి తరువాత ముఖ్యమంత్రి అయ్యాక కోర్టులో ఈ మేరకు వేసిన పిటిషన్ ను ఎందుకు ఉపసంహరించుకున్నారు?
6. వివేకానందరెడ్డి వంటి ప్రముఖ వ్యక్తిని అడ్డు తొలగించే కుట్ర, దాని అమలు వైఎస్సార్ కుమారుడు, ప్రతిపక్ష నాయకుడు అయిన జగన్ రెడ్డికి తెలియకుండా జరుగుతుందా?

ఈ ప్రశ్నలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమాధానం చెప్పలేనివి. ఆప్తుడీయుల గొడ్డలి వేటుకు సొంత బాబాయి బలై ఐదేళ్లు నిండినా ఏనాడు లేశమంత బాధనైనా వ్యక్తం చేయని జగన్ రెడ్డి నిందితుల రక్షణ కోసం చేసిన పలు నిర్వాకాలు ఆయనను ప్రధాన దోషిగా నిలబెట్టాయి. అందుకనే రాష్ట్ర ప్రజలు.. 'జగన్ రెడ్డి! యూ కిల్డ్ బాబాయ్! అని ముక్త కంఠంతో అంటున్నారు.

# వై నాట్ 175 జగన్.. ఛలో లండన్

- ఏ సర్వే చూసినా కూటమిదే ప్రభంజనం
- సైకో జగన్ దారుణ పరాజయం ఖాయం
- వైసీపీని శాశ్వతంగా గోతిలో పాతిపెట్టే సమయం వచ్చింది
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఉద్ఘాటన



అమరావతి: రాష్ట్రానికి సంబంధించి ఏ సర్వే నివేదిక చూసినా టీడీపీ-బీజేపీ-జనసేన కూటమిదే తిరుగులేని విజయం అని చెబుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఇటీవల ఇండియాటుడే..నేడు ఏబీపీ, న్యూస్ 18 ఏ సర్వే గణాంకాలు వెల్లడైనా, ఏపీలో మూడు పార్టీల కూటమిదే తిరుగులేని విజయం అని తేల్చేస్తున్నాయన్నారు. సైకో జగన్ చేతిలో ధ్వంసమైన రాష్ట్రాన్ని ఎన్డీఏ కూటమి పునర్నిర్మాణం చేయగలదని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని జాతీయ మీడియా సంస్థల సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఏపీలో మెజారిటీ లోక్‌సభ స్థానాల్లో టీడీపీ జనసేన విజయం సాధిస్తాయని గతంలో ఇండియా టుడే సర్వే వెల్లడించగా, ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఏబీపీ సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్ సభ స్థానాలకు గాను 20 స్థానాల్లో ఎన్డీఏ కూటమి (బీజేపీ, టీడీపీ, జనసేన) విజయం సాధిస్తాయని తేలింది. మరో జాతీయ మీడియా సంస్థ న్యూస్ 18 ఒపీనియన్ పోల్ సర్వేలోనూ 18 స్థానాల్లో ఎన్డీఏ గెలుస్తుందని వెల్లడైంది. సైకో జగన్ గ్యాంగ్ ఏ విషవ్యూహం పన్నినా దారుణ పరాజయం నుంచి వైకాపా తప్పించుకోలేదని సర్వేలు కుండబద్దలు కొట్టాయి. ప్రజావ్యతిరేక తుఫానులో వైకాపాకి అంతిమయాత్ర ఖాయం. హలో వై నాట్ 175 జగన్ ..ఛలో లండన్ .. వైసీపీ జెండా పీకి శాశ్వతంగా గోతిలో పాతిపెట్టే సమయం ఆసన్నమైందని లోకేష్ స్పష్టం చేశారు.

# కూటమిదే ప్రభజంనం

*రెండు సర్వేల అంచనా*

**ఏబీపీ-సీ ఓటర్ సర్వేలో ఎన్డీఏకి 20, వైసీపీకి 5 లోక్‌సభ స్థానాలు**

**న్యూస్ 18 సర్వేలో ఎన్డీఏకి 18, వైసీపీకి 7 లోక్‌సభ స్థానాలు**

ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. ఎవరు విజయం సాధిస్తారనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఈ నేపథ్యంలోనే.. కొన్ని జాతీయ వార్తా సంస్థలు సర్వేలు నిర్వహించాయి. ఈ సర్వేలు రెండూ ఈసారి టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ఘనవిజయం సాధిస్తుందని తెలిపాయి. ఈ కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయమని వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమిలోని బీజేపీ, టీడీపీ, జనసేనకు 20 సీట్లు, వైసీపీకి 5 సీట్లు రావొచ్చునని ఏబీపీ-సీ ఓటర్ సర్వే అంచనా వేసింది. ఏపీలో మొత్తం 25 లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా..అందులో ఇరవై స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించనుంది. మరో ఐదు స్థానాల్లో మాత్రమే.. అధికార వైసీపీ విజయం సాధించబోతున్నట్లుగా తేలింది. ఎన్డీఏ కూటమికి 45 శాతం ఓట్లు వస్తాయని.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 42 శాతం ఓట్లు వస్తాయని సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమికి మూడు శాతం రాగా.. ఇతరులకు పది శాతం వరకూ ఓట్లు వచ్చే అవకాశం ఉందని తేలింది. ఇక సీట్ల పరంగా చూస్తే.. బీజేపీ మూడు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించడానికి అవకాశం ఉంది. తెలుగుదేశం, జనసేన పదిహేడు స్థానాల్లో విజయం సాధించనున్నాయి. మొత్తంగా ఈ కూటమికి ఇరవై స్థానాలు వస్తాయని సీఓటర్ సర్వేలో తేలింది. అదే విధంగా న్యూస్ 18 నిర్వహించిన సర్వేలో ఏపీలో ఎన్డీయే కూటమికి 18, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 7 స్థానాలు వస్తాయని అంచనా వేసింది.

# గ్రూప్-1 అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

## టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్

- ప్రభుత్వ పెద్దల హస్తంతోనే ఏపీపీఎస్సీ పరీక్షలు, నియామకాల్లో అక్రమాలు
- ఐపీఎస్ అధికారులు గౌతమ్ సవాంగ్, సీతారామాంజనేయులుపై కేసు నమోదు చేయాలి
- సర్వీస్ కమిషన్‌ను జగన్ వైసీపీ కార్యాలయంగా మార్చి నాశనం చేశాడు
- లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం
- ఏపీపీఎస్సీ పెద్దలు కోర్టును సైతం మోసగించే ప్రయత్నం చేశారు
- రాజకీయ మూల్యాంకనంతో నిరుద్యోగుల గొంతుకోశారు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన వ్యవస్థల విధ్వంసానికి ఏపీపీఎస్సీ కూడా బలయిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాజ్యాగబద్ధ సంస్థ అయిన సర్వీస్ కమిషన్‌ను కూడా రాజకీయ లబ్ధికి, అక్రమాలకు వేదిక చేసి సీఎం జగన్‌రెడ్డి లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ,మూల్యాంకనంలో ప్రభుత్వ పెద్దల వైఫల్యాలు, కుట్రలకు నిరుద్యోగ యువత బల యిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో మునుపెన్నడూ లేని వివాదాలు ఎందుకు తలెత్తాయని..వాటికి కారణాలు ఏంటో బహి ర్గతం చేయాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మూల్యాం కనం, మాన్యువల్ మూల్యాంకనం అంటూ మోసపూరి త చర్యలతో రాజకీయ మూల్యాంకనానికి పాల్పడ్డారని మండిపడ్డారు. తమవారిని పోస్టింగుల్లో కూర్చో బెట్టుకు నేందుకు గ్రూప్ 1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఏపీపీఎస్సీ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో అక్రమాలకు పాల్పడి సర్వీస్ కమిషన్ ప్రతిష్టను, విశ్వసనీయతను దెబ్బతీశా రన్నారు. ఏపీపీఎస్సీని రాజకీయ పునారావాస కేంద్రం గా మార్చి... అక్రమాలకు పాల్పడడమే కాకుండా హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పు దోవపట్టించే ప్రయత్నం చేయటం విస్మయం కలిగిం చిందనన్నారు. ఈ అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దల పాత్ర నిగ్గుతేలాలంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థకు కార్యదర్శిగా పనిచేసిన మరో ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులను తక్షణమే సస్పెండ్ చేసి కేసు నమోదు చేసి విచారణ జరపాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ముమ్మాటికీ ప్రభుత్వ పెద్దల అక్రమాల వల్లనే పరీక్షల రద్దు జరిగిం దన్నారు. సీబీఐ విచారణ జరిపితే ఉన్నతాధికారుల పాత్రతో పాటు ప్రభుత్వ పెద్దల అక్రమాలు కూడా బట్ట బయలు అవుతాయన్నారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే దీనిపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలన్నారు. అటు జాబ్ క్యాలెండర్ రాక, ఇటు ప్రైవేటు సెక్టార్‌లో ఉద్యోగాలు లేక తీవ్ర నిరాశలో ఉన్న యువత, తాజా అక్రమాలతో పూర్తిగా నిస్పృహలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. లక్షల మంది విద్యార్థులు ఏళ్ల తరబడి పడిన కష్టాన్ని, వారి ఆశలను జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని ఒక ప్రకటనలో చంద్రబాబు దుయ్యబట్టారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్





అమరావతి(చైతన్యరథం): కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. పసుపు కండువా కప్పి సంజీవ్ కుమార్‌ను చంద్రబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సంజీవ్‌కుమార్‌తో పాటు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ ప్యాలకుర్తి రమేష్, వెంకాయపల్లె ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, వాల్మీకీ సంఘం నాయకులు ముండ్ల శేఖర్, తలారి కృష్ణ, ఎన్జీవో మాజీ నాయకులు కుబేర స్వామి, నరసింహులు, శాంతకుమారి, తదితరులు టీడీపీలో చేరారు.



## ఆ అధికారులను ఎన్నికల విధుల నుండి తప్పించండి

- అక్రమ పద్ధతుల్లో గ్రూప్ 1 ఉద్యోగాలు పొందారు
- కీలకమైన ఆర్‌డీఓ పదవుల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారు
- హై కోర్టు తీర్పు అమలు చేసేలా సీఎస్‌ను ఆదేశించండి
- సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి: భారీ కుంభకోణం జరిగి న, 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ ద్వారా అక్రమ పద్ధతుల్లో ఉద్యోగాలు పొందిన వారిని ఎన్నికల విధుల నుండి తొలగించా లని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి (సీఎస్)కి తగిన ఆదేశాలు జారీ చేయాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి గురువారం అచ్చెన్నాయుడు లేఖ రాశారు. 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ ద్వారా ఇప్పటికే ఉద్యోగాలు పొందిన పలువురు ఎన్నికల విధులకు సంబంధించి కీలకమైన పదవు ల్లో ఉన్నారని లేఖలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వారిని ఆ స్థానాల నుండి తప్పించాలి. 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ పై హైకోర్టు ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోండి. ఆ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొంది ఇప్పటికే కొంత మంది ఆర్‌డీఓలుగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తు న్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం వారిని ఆ విధుల్లో కొనసాగించ డానికి వీలులేదు. కావున వారిని ఎలక్ష నేతర విధులకు బదిలీ చేయాలని అచ్చెన్నాయుడు కోరారు.

### పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులి వర్తి నాని సతీమణి సుధారెడ్డి పట్ల దురుసు గా వ్యవహరించి, ఆమెను గాయపరిచిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవా లంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అచ్చెన్నాయుడు మరో లేఖ రాశారు. తిరు పతి ఈస్ట్, రేణిగుంట ఎస్ఐలు సుధారెడ్డి పట్ల దురుసుగా ప్రవర్తించారని లేఖలో పేర్కొన్నారు. ఆ రోజు తెల్లవారుజామున 3 గం.లకు తుమ్మలగుంట గ్రామంలో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని సుధారెడ్డికి సమాచారం వచ్చింది. సుధారెడ్డి, ఆమె భర్త పులివర్తి నాని అక్కడకు వెళ్లేందుకు బయట కు రాగా అప్పటికే పదుల సంఖ్యలో పోలీ సులు ఇంటిని చుట్టుముట్టి ఉన్నారు. వారి కి కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా హౌస్ అరెస్టు చేశారు. ఎంతో కష్టంతో పేదల ఇళ్లు కూల్చేస్తున్న ప్రదేశం వద్దకు వెళ్లగా అక్కడ కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట పోలీసుస్టేషన్ ఎస్ఐ మల్లిఖార్జునలు దురుసుగా ప్రవర్తిం చారు. మహిళ అని కూడా చూడకుండా సుధారెడ్డిని పోలీసు వ్యానులోకి బలవం తంగా నెట్టి ఆమె కుడి కాలుకు గాయ మయ్యేందుకు కారకులయ్యారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా పేదల ఇళ్ల ను ఎలా కూలుస్తారు? మహిళపై దురుసు గా ప్రవర్తించిన ఇద్దరు పోలీసు అధికారు లపై తగు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు.

### ఫిర్యాదులపై చర్యలేవీ?

ఓటర్ల జాబితాలు, ఎన్నికల అవకతవక లకు సంబంధించి ఇప్పటి వరకు టీడీపీ తరఫున 49 ఫిర్యాదులు రాష్ట్ర ప్రధాన ఎన్ని కల అధికారికి పంపిచాము.వాటిపై ఇప్పటి వరకు ఎన్నికలసంఘం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆ ఫిర్యాదులను పరిశీలించి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని అచ్చె న్నాయుడు మరో లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మిగనూరు టికెట్‌కు వైసీపీలో రూ.10 కోట్లు అడిగారు

### నా వద్ద అంత డబ్బు లేదని తప్పుకున్నా: ఎంపీ సంజీవ్‌కుమార్

వైసీపీకి గుడ్ బై చెప్పిన కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ఈసారి ఎన్నికల్లో తనకు ఎంపీ టికెట్ కాకుండా, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే టికెట్ ఇస్తామనే ప్రతిపాదన చేశారని వెల్లడించారు. వైసీపీలో ఉండి రూ.10 కోట్లు ఇస్తే ఎమ్మిగనూరు టికెట్ ఇస్తామని చెప్పారని వివరించారు. తనకు, సిట్టింగ్ ఎమ్మెల్యే (చెన్నకేశవరెడ్డి)కి మధ్య డబ్బు పోటీ పెట్టారని ఆరోపించారు.అయితే, నా వద్ద అంత డబ్బు లేదని చెప్పి గౌరవంగా తప్పుకున్నానని సంజీవ్ కుమార్ తెలిపారు. మరి ఎమ్మిగనూరు వైసీపీ టికెట్ దక్కించుకున్న బుట్టా రేణుక ఎంత సమర్పించారో తనకు తెలియదని అన్నారు. వైసీపీలో బీసీలకు బీసీలకు మధ్య, ఎస్సీలకు ఎస్సీలకు మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని సంజీవ్ కుమార్ విమర్శించారు. గొడవలు సృష్టించే విచ్ఛిన్నకర రాజకీయాలు వైసీపీలో చూశానని వెల్లడించారు.

## పిఠాపురం బరిలో పవన్

### స్వయంగా ప్రకటించిన జనసేనాని

అమరావతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతారనే సస్పెన్స్‌కు తెరపడింది. కాకినాడ జిల్లా పిఠాపురం నుం చి పోటీ చేయబోతున్నట్లు ఆయన గురువారం స్వయంగా ప్రకటించారు. ప్రస్తుతం ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని, ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని ఆయన స్పష్టతనిచ్చారు. ఈ మేరకు జనసేన సోషల్ మీడియా సమావేశంలో పవన్ అధికారి కంగా ప్రకటించారు.

2014లో పార్టీ స్థాపించగానే పిఠాపురం నుంచి చేయమని అడిగారని ఆయన వెల్లడించారు. తెలంగాణ నుంచి, పిఠాపురం నుంచి పోటీ చేయమంటూ తనకు వినతులు వచ్చాయని అన్నారు. అయితే రాష్ట్రం కోసం ఆలోచించి అప్పుడు పిఠాపురం నుంచి పోటీ చేయలేకపోయానన్నారు. నిజం చెప్పాలంటే, ఎన్నికల గురించి తాను ఎప్పుడూ ఆలోచించలేదని, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నిలబడదామను కున్నానని,అందుకే 2014లో పార్టీ ఆఫీస్‌ను అక్కడినుంచి ప్రారంభించానని అన్నారు.

# ఓటమి భయంతోనే వాలంటీర్ల ద్వారా జగన్‌రెడ్డి ప్రలోభాలు

- సంక్షేమ పథకాలు నిలిపివేస్తామంటూ ప్రజలకు బెదిరింపులు
- ప్రజాధనాన్ని గౌరవవేతనంగా తీసుకుంటూ వైసీపీ కార్యకర్తలా వాలంటీర్లు
- ధ్వజమెత్తిన టీడీపీ సీనియర్ నేత ఎంఏ షరీఫ్
- చంద్రబాబు వచ్చాక సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన వాలంటీర్లు వైసీపీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తప్పుబట్టారు. ప్రజాధనాన్ని గౌరవ వేతనంగా ఇస్తూ వాలంటీర్లను వైసీపీ కార్యకర్తల్లా వాడుకుంటారా? స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం వాలంటీర్లను వాడుకుని జగన్‌రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. వైసీపీకి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా బెదిరిస్తున్నారు. ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలో కూడా వాలంటీర్ల ద్వారా జగన్‌రెడ్డే చెబుతారా? వాలంటీర్లు ఎక్కడెక్కడ ఏఏ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారో రాష్ట్ర ఎన్నికల సంఘానికి అనేకమార్లు ఫిర్యాదు చేశాం. వాలంటీర్లను భయపెట్టి వైసీపీ స్థానిక నాయకులు పార్టీ కార్యక్రమాలు చేయించుకుంటున్నారు. ఉరవకొండలో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి వాలంటీర్లు ప్రజలను తీసుకొచ్చి దాన్ని విజయవంతం చేయడానికి ప్రయత్నించారు. రాయదుర్గంలో కూడా ఇలానే వాలంటీర్లతో పార్టీ పనులు చేయించుకున్నారు. పాతపట్నంలో స్థానిక వైకాపా ఎమ్మెల్యేరెడ్డి శాంతి వాలంటీర్లకు రూ.10 వేలు విలువ చేసే బహుమతులను అందజేశారు. అంతేకాకుండా రాబోయే ఎన్నికల్లో ప్రజలకు నగదు పంపిణీ చేయాలని వాలంటీర్లకు హుకుం సైతం జారీచేశారు. వాలంటీర్లతో పార్టీ పనులు చేయించుకుంటున్న వైకాపా నాయకులు తీరు చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా ఖూనీ చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. కాకినాడలో ఎంపీ వంగా గీత, వాలంటీర్లతో మాట్లాడుతూ..జగన్ రెడ్డి మీకు ఈ ఉద్యోగాలు ఇచ్చారు.. కాబట్టి ఆయన రుణం తీర్చుకోవాలని చెప్పారు. అధికార పక్షం గానీ, ప్రతిపక్షం గానీ ప్రజలకు ఏం చేస్తామో చెప్పి వారితో ఓట్లు వేయించుకోవాలి. అంతేకానీ, ప్రజలను ప్రలోభాలకు గురి చేసి ఓట్లు అడగటం అప్రజాస్వామికం. వాలంటీర్లను ఎన్నికల కార్యకలాపాలకు ఉపయోగించరాదని ఎన్నికల సంఘం ఆదేశించినప్పటికీ వైసీపీ నేతలు.. వాలంటీర్లతో పార్టీ కార్యక్రమాలు చేయించుకుంటున్నారు. 40 రోజుల్లో వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోబోతోంది. వాలంటీర్ చెబుతున్నట్లు సంక్షేమ పథకాలు రద్దవుతాయని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. అరాచక,అప్రజాస్వామిక,నియంత ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించడానికి టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలతో కలిసి రావాలని.. వైకాపా నాయకులు, వాలంటీర్లు పెట్టే ప్రలోభాలాకు గురికావద్దని ప్రజలను షరీఫ్ కోరారు.

**ఎన్నికల సంఘానికి సవాల్: కోనేరు సురేష్**

ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న టీడీఎల్పీ కార్యక్రమాల ఇన్‌ఛార్జి కోనేరు సురేష్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ కార్యకర్తలను వాలంటీర్లుగా నియమించుకుని వారితో పార్టీ పనులు చేయించుకోవడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తిరుపతి, ఆత్మకూరు నియోజకవర్గాలకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో వాలంటీర్లు ఓటర్ల లిస్టులను పరిశీలించడం, ఓటర్లను తీసుకెళ్లి ఓటేయించడం లాంటివి చేశారు. నాడు ఎన్నికల విధుల్లో పాల్గొన్న వాలంటీర్లపై, వారికి సహకరించిన ఎన్నికల అధికారులపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ పరిస్థితి దాపురించేది కాదు. ఎన్నికల సంఘం ఉదాసీన వైఖరి కారణంగానే నేడు ఈదుస్థితి దాపురించింది. చంద్రగిరిలోని గ్రామ సచివాలయాల్లో గిఫ్టులు భద్రపరిచి అక్కడ నుంచి ప్రజలకు పంచారు. వాలంటీర్లు వైసీపీకి పనిచేయాలని ధర్మాన ప్రసాదరావు లాంటి మంత్రులు బహిరంగంగా చెబుతుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోంది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘానికి సవాల్ విసురుతున్నారు. వీరిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని మొత్తం 2.45 లక్షల మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే గిఫ్టులు ఇస్తున్నారంటే ప్రజాధనం దోపిడీ చేయడం కాదా? ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్న వాలంటీర్లు నిష్పక్షపాతంగా ఉండాలని టీడీపీ అధినేత చంద్రబాబు కూడా వాలంటీర్లకు సూచించారు. వైసీపీ పక్షంగా వ్యవహరించి జగన్ రెడ్డికి అనుకూలంగా పనిచేస్తే..రాబోయే ప్రభుత్వంలో వారిపై చర్యలు తీసుకుంటామని సురేష్ హెచ్చరించారు.



# తొక్కేయాలని చూస్తే.. మేమే తొక్కేస్తాం

- ఇంకెవడూ బతకకూడదు, మా గుంపే బతకాలంటే కుదరదు
- నేను రాజకీయాల్లోకి వచ్చింది మార్పు కోసం
- అవసరమైనప్పుడు తగ్గాల్సిందే
- జనసేనాని పవన్ ఉద్ఘాటన

అమరావతి: తాను రాజకీయాల్లోకి వచ్చింది అధికారం కోసం కాదని, మార్పు కోసం అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మంగళగిరిలో పార్టీ ప్రధాన కార్యాలయంలో శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఒక ఆశయం కోసం రాజకీయాల్లోకి వచ్చానని, అయితే ఓడిపోయాక శూన్యంగా అనిపించిందని అన్నారు. జనసేన పార్టీని 150 మందితో ప్రారంభించామని, నేడు 6.50 లక్షల మంది క్రియాశీలక సభ్యుల స్థాయికి పార్టీ ఎదిగిందని తెలిపారు. విధానపరంగానే విభేదిస్తాను తప్ప... వైసీపీపై కానీ, జగన్ పై కానీ తనకు వ్యక్తిగత ద్వేషమేమీ లేదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. మేం తప్ప ఇంకెవడూ బతకకూడదు... మా గుంపే ఎదగాలి అంటే కుదరదని స్పష్టం చేశారు. మీరు మమ్మల్ని తొక్కేస్తామంటే మేమూ మిమ్మల్ని తొక్కేస్తాం అని హెచ్చరించారు. నేను ప్రపంచమంతటికీ తెలిసిన పాప్యులర్ నటుడ్నే కావొచ్చు... కానీ నేను రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆ పాప్యులారిటీ అధికారంలోకి బదిలీ కాదు... అందుకే నేను పాతికేళ్లు పనిచేయాలన్న లక్ష్యంతో వచ్చానని పవన్ స్పష్టం చేశారు.

**అంచెలంచెలుగా ఎదుగుతున్నాం**

ఒక్కోసారి అభిమానం మనల్ని ఎదగనివ్వదు. వైసీపీ నేతలు నిన్ను తిడుతున్నారు... ఎందుకు వచ్చావు రాజకీయాల్లోకి అంటారు. నేను మీ కోసం రాజకీయాల్లోకి రాలేదు... నా నేల ఇది, నా దేశం ఇది, నా సమాజం ఇది. మా ఇంట్లో వాళ్లు కూడా ఎందుకు రాజకీయాలు అన్నారు. నేనేమీ చేయకపోయినా దాడులు చేస్తుంటే ఏం చేయాలి? అని వారిని ప్రశ్నించాను. ఓ దశలో సినిమాలు చేసుకుందాం అనుకున్నాను. కానీ, పనిగట్టుకుని మరీ అత్తారింటికి దారేది సినిమాను ఇంటర్నెట్లో రిలీజ్ చేశారు. అప్పుడే మా వాళ్లకు చెప్పాను... నన్ను ప్రశాంతంగా బతకనివ్వరు అని. నా ఎదుగుదలే నాకు శాపమైపోయింది, మీ గుండెల్లో ఉన్న అభిమానమే నాకు శాపమైపోయింది.



2014 నుంచి అంచెలంచెలుగా రాజకీయంగా ఎదుగుతున్నాం. జనసేన ఇప్పుడు గుర్తింపు ఉన్న పార్టీగా ఎదిగింది. 18 లక్షల పై చిలుకు ఓట్లు వచ్చాయి మనకు. మనకు 10 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉండుంటే జనసేన స్థాయి మరోలా ఉండేది. కానీ ఆ రోజున నా వ్యూహాలు ఎవరూ అమలు చేయనివ్వలేదు. నేను వెళితే లక్షలాది మంది జనం వస్తారు కానీ ఆ లక్షలాది మంది ప్రజలు లక్షలాది ఓటర్లు కారు. వారందరూ ఓట్లు వేస్తే పరిస్థితి వేరేగా ఉండేదని పవన్ అన్నారు.

**అవసరమైనప్పుడు తగ్గాలి**

ఓ వ్యక్తిగా నేను ఏంటి? ఓ రాజకీయ నాయకుడిగా నేను ఏంటి? అనేది నాపై నాకు చాలా అవగాహన ఉంది. నా వ్యూహం నాకుంది... నన్ను స్వేచ్ఛగా వదిలేయండి అని ఎందుకు చెబుతానంటే... నేనేంటో నాకు తెలుసు... నాలో నాకు అరమరికలు ఉండవు... నన్ను నేను బ్లాక్ అండ్ వైట్ లో చూస్తాను. కానీ నన్ను మరో స్థాయిలో చూడాలనుకునే వారు మాత్రం నేను ఎవరి దగ్గరా తగ్గడాన్ని భరించలేరు. కానీ తగ్గడం చాలా అవసరం. పరిస్థితులు అనుకూలించనప్పుడు తగ్గి ఉండడంలో తప్పులేదని పవన్ చెప్పారు.

## యుద్ధంలో గెలుపు గురించే ఆలోచించాలి

2019లో 30 స్థానాల్లో పోటీ చేద్దామనుకున్నాను. కానీ అందరూ ఒత్తిడి చేయడంతో నిస్సహాయ పరిస్థితుల్లో రాష్ట్రమంతా పోటీ చేయాల్సి వచ్చింది. దారుణం ఏంటంటే... ఆ సమయంలో నేను ఓడిపోతున్నానన్న సంగతి కూడా నాకు తెలుసు. ఒకసారి యుద్ధంలోకి దిగాక ఓటమి, గెలుపు గురించి ఆలోచించకుండా యుద్ధమే చేయాలి. గాజువాకలో ఎలాగూ ఓడిపోతానని తెలుసు... ప్రచారం ముగించగానే అర్థమైంది భీమవరంలో కూడా ఓడిపోతున్నానని. రెండు చోట్ల ఓడిపోయినవాడికి దేశం మీద, సమాజం మీద ఇంత పిచ్చి అవసరమా అనిపించింది. కానీ నాకు భగవంతుడు ఒకటే చెప్పాడు... అది నీ బాధ్యత కాబట్టి నిర్వర్తించు అన్నాడు. కర్మయోగిలా పనిచేసుకుంటూ వెళ్లు... ఫలితం కోసం చూడకు అనే సూత్రాన్ని పాటిస్తానని పవన్ అన్నారు.

# గీతాంజలి మృతి వైసీపీ చేసిన హత్యే

- ఆడబిడ్డ చావుపైనా శవ రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డిని ఏమనాలి?
- రాజకీయ లబ్ధికోసం ఇంత నీచానికి దిగజారతారా
- జగన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారు
- తెలుగుమహిళ అధ్యక్షురాలు అనిత మండిపాటు



అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారతాడని, ఆడపిల్ల చావును కూడా శవ రాజకీయాలకు వాడుకుంటాడని చెప్పడానికి తెనాలికి చెందిన గీతాంజలి మృతిపై చేస్తున్న శవ రాజకీయమే నిదర్శనమని తెలుగుమహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త గీతాంజలిని ఆ పార్టీనే హత్య చేసిందన్నారు. అనుమానాస్పదంగా చనిపోయిందని ఒకసారి, హత్య అని ఒకసారి, ఆత్మహత్య అని ఒకసారి ఇలా రకరకాలుగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారన్నారు. యూట్యూబ్‌లో చిన్న చిన్న వీడియోలు చేసుకునే గీతాంజలి బాగా మాట్లాడుతుందని గుర్తించిన వైసీపీ నేతలు ఆమెతో కొన్ని వీడియోలు చేయించి డబ్బు ఇచ్చేవారు. ప్రతిరోజూ తెనాలి నుంచి విజయవాడకు జన్మభూమి ఎక్స్‌ప్రెస్ లో వస్తూండేది. రోజువారీ ఖర్చుల కింద గీతాంజలికి వైసీపీ అకౌంట్ నుంచి డబ్బులు వెళ్లేవి. 7వ తేదీన గీతాంజలి రైలు ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో ఆమెతో పాటు తెనాలి రైల్వేస్టేషన్ లోనే ఉన్న ఆ ఇద్దరి పేర్లు ఎందుకు బయట పెట్టడం లేదు? సీసీ ఫుటేజ్ ఎక్కడ? చనిపోయాక కూడా ఆమెను గుర్తు తెలియని శవంగా రెండు రోజులు ఆస్పత్రిలో ఎందుకు అట్టిపెట్టారు? టీడీపీ సోషల్ మీడియా ప్రచారం వల్లే గీతాంజలి చనిపోయిందని ఆమె భర్తతో వైసీపీ వాళ్లు ఫిర్యాదు ఇప్పించారు. ఈ నెల 7వ రైలు కిందపడి గీతాంజలి తీవ్రంగా గాయపడితే, టీడీపీ ట్రోల్స్ వల్లే చనిపోయిందని 11వ తేదీన ఆమె భర్తతో ఫిర్యాదు ఇప్పించారు. నారా లోకేష్ అకౌంట్ నుంచి ట్వీట్ పెట్టినట్టు ఒక ఫేక్ ట్వీట్ పెట్టి, ఆడపిల్ల చావును కూడా వైసీపీ నీచ రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేశారు. మీ కోసం పనిచేసిన ఆడపిల్ల చనిపోతే గుర్తించని శవంగా రోజుల తరబడి ఉంచేస్తారా? కుటుంబసభ్యులకు అప్పగించరా? నీచ వైసీపీని బంగాళాఖాతంలో కలపాలి.

అసలు ఆడబిడ్డల చేత తప్పుడు వీడియోలు చేయించడమేంటి? గీతాంజలికి 8 ఏళ్ల కుమారుడు ఉంటే ఐదేళ్లుగా అమ్మఒడి ఎలా వస్తోంది? మీ అరాచకాలపై ప్రశ్నిస్తే దుష్ప్రచారం చేస్తున్నారు. గీతాంజలి చావు విషయంలో రాజకీయ లబ్ధికి పాకులాడటం దుర్మార్గం. శవాలతో రాజకీయాలు చేయడం జగన్ రెడ్డికి బాగా అలవాటు. బాబాయ్ హత్య, కోడికత్త అంశాల్లోనూ ఇదే విధంగా చేశారు. వైసీపీ సోషల్ మీడియాలో మహిళలపై నీచపు ట్రోల్స్ చేస్తున్నారు. ఇప్పుడు గీతాంజలిని బలి తీసుకుని ప్రచారానికి వాడుకుంటున్నారు. ఆడబిడ్డ చావునూ వదలని జగన్ రెడ్డిని ఏమనాలో అర్థం కావడం లేదు. జగన్ రెడ్డికి అతి త్వరలో ప్రజలే బుద్ధి చెప్తారని అనిత హెచ్చరించారు.

# గ్రూప్ 1 ఉద్యోగాల్లో జగన్ గ్యాంగ్ దోచేసింది రూ.150 కోట్లు

- సీఎం జగన్, సజ్జల డైరెక్షన్‌లో..
- సీతారామాంజనేయులు, సవాంగ్ కనుసన్నల్లో భారీ కుంభకోణం
- డిప్యూటీ కలెక్టర్ పోస్టు రూ.2.5 కోట్లకు..
- డీఎస్పీ పోస్టు రూ. 1.5 కోట్లకు అమ్ముకున్నారు
- అధికారంలోకి రాగానే విచారణ జరిపిస్తాం, ఎవరినీ వదలం
- స్పష్టం చేసిన టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరాం

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లో జగన్ మాఫియా లక్షలాది కోట్లు దోచుకున్న జగన్ గ్యాంగ్, అవి చాలవన్నట్టు చివరకు గ్రూప్-1 ఉద్యోగాల్ని సైతం బహిరంగా మార్కెట్‌లో అమ్ముకుని రూ.150 కోట్ల అవినీతికి పాల్పడ్డారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ధ్వజమెత్తారు. గురువారం నాడు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... జగన్‌రెడ్డి గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా వారికి దక్కాల్సిన ఉద్యోగాల్ని సైతం బహిరంగ వేలం పెట్టి అమ్ముకోవటం దుర్మార్గమని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం 2018, డిసెంబర్ 31న గ్రూప్-1 కు సంబంధించి 169 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ తరువాత దురదృష్టవశాత్తు ఎన్నికల అనంతరం జగన్ ముఖ్యమంత్రయ్యారు. వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. దాదాపు 9 వేల మంది మెయిన్స్‌కి అర్హత సాధించారు. వీరంతా తమ ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ జగన్ రెడ్డి ఆ ఉద్యోగాలను బహిరంగ మార్కెట్‌లో తెగనమ్ముకుని పేద బిడ్డలకు అన్యాయం చేశారని పట్టాభి దుయ్యబట్టారు. ఒక్కో డిప్యూటీ కలెక్టర్ పోస్టు రూ. 2.50 కోట్లకు, డీఎస్పీ పోస్టును రూ. 1.50 కోట్లకు అమ్ముకున్నారు. ఈ కుంభకోణం అంతా సీఎం జగన్, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్‌లో, ఇంటిలిజెన్స్ డీజీ (నాటి ఏపీపీఎస్సీ సెక్రటరీ) సీతారామాంజనేయులు, ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ కనుసన్నల్లోనే జరిగిందని పట్టాభి ఆరోపించారు.

### హైకోర్టు తీర్పుపై ఏం సమాధానం చెబుతారు?

గ్రూప్-1 ఉద్యోగాల పరీక్షల నిర్వహణలో ఏపీపీఎస్సీ అనేక అవకతవకలకు పాల్పడిందని బుధవారం హైకోర్టులో జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తీర్పు ఇచ్చారు. మెయిన్స్ పరీక్షల జవాబు పత్రాలను 3 సార్లు వాల్యూయేషన్ (ఒకసారి డిజిటల్, రెండు సార్లు మాన్యువల్ ) చేసి వైసీపీ పెద్దలకు కావాల్సిన వారికి ఉద్యోగాలు కట్టబెట్టారు. ఏపీపీఎస్సీ రూల్ 3(9) ప్రకారం 3 సార్లు వాల్యూయేషన్ చేయటం చట్ట విరుద్ధమని, గతంలో ఉద్యోగాలు పొందిన వారి నియామకాలు చెల్లవని, తిరిగి 6 నెలల్లోపు మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించి నియామక ప్రక్రియ పూర్తి చేయాలని కోర్టు ఆదేశాలిచ్చింది. దీనికి సీఎం జగన్ ఏం సమాధానం చెబుతారు? తెలంగాణలో గ్రూప్ 1,2 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడితే అక్కడ యువత ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించివేశారు. రేపు జగన్ పరిస్థితి కూడా అదే. జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా, పరిశ్రమలు తీసుకురాకుండా ఉన్న ఉద్యోగాల్ని పోస్టుకొక రేటు కట్టి యువత జీవితాలతో జగన్‌రెడ్డి ఆడుకున్నారని పట్టాభి విమర్శించారు.

### డిజిటల్ మూల్యాంకనం ఎందుకు చేయించారు

చంద్రబాబు ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పేరా. నెం. 1.5 లో మెయిన్స్ పరీక్షల జవాబు పత్రాలు మాన్యువల్ (సాంప్రదాయ) విధానంలో దిద్దాలని స్పష్టంగా ఉంది. కానీ తాడేపల్లి ప్యాలెస్ ఈ ఉద్యోగాల్లో డబ్బులు దండుకునేందుకు పథకం రూపొందించింది. టీడీపీ హయాంలో మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న వ్యక్తి, రిటైర్డ్ ప్రొఫెసర్ పీ ఉదయ్ భాస్కర్‌ని ఏపీపీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తే..జగన్ రెడ్డి ఆయన్ని డమ్మీగా మార్చి ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ అంజనేయులుని ఏపీపీఎస్సీ సెక్రటరీగా నియమించి ఈ కుంభకోణానికి తెరలేపారు. మాన్యువల్ వాల్యుయేషన్ విధానం పక్కన పెట్టి డిజిటల్ వాల్యూయేషన్ చేసి తమకు నచ్చిన వారిని ఎంపిక చేశారు. దీనిపై అనేక మంది అభ్యర్థులు కోర్టుకెళ్లారు. నోటిఫికేషన్ కి విరుద్ధంగా డిజిటల్ వాల్యుయేషన్ చేయటం చట్ట విరుద్ధమని, మాన్యువల్ వాల్యుయేషన్ చేయాలని 2021 అక్టోబర్ 1న హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుకు లోబడి ఆనాటి ఏపీపీఎస్సీ సెక్రటరీ సీతారామాంజనేయులు డైరెక్షన్‌లో 21 డిసెంబర్ నుంచి 2022 ఫిబ్రవరి 14 మధ్య మాన్యువల్ వాల్యూయేషన్ జరిగింది. ఆ ఫలితాలు విడుదల చేయకుండా ఆ తర్వాత 2022, ఫిబ్రవరి 24న గౌతమ్ సవాంగ్ పదవిలోకి వచ్చాక మరోసారి మాన్యువల్ విధానంలో పేపర్లు దిద్దించి మరో లిస్టు ఎందుకు తయారు చేశారు? పంపకాల్లో తేడా వచ్చిందనా? దీనికి సమాధానం చెప్పాలి. అంటే వాళ్ల ధన దాహం కోసం ఒక జవాబు పత్రాన్ని 3 సార్లు



వాల్యుయేషన్ (ఒకసారి డిజిటల్ వాల్యుయేషన్ రెండు సార్లు మాన్యువల్ వాల్యూయేషన్) చేసి మన బిడ్డల జీవితాల్ని నాశనం చేశారని పట్టాభి తప్పుబట్టారు.

### ఒక్కసారే మాన్యువల్ వాల్యూయేషన్ పచ్చి అబద్ధం

సీతారామాంజనేయులు ఏపీపీఎస్సీకి సెక్రటరీగా ఉన్నపుడు హాయ్ ల్యాండ్ రిసార్ట్‌లో ఒకసారి మాన్యువల్ వాల్యుయేషన్ చేయించారు.ఇది వాస్తవం. గ్రూప్ 1 కి మెయిన్స్ పేపర్ వాల్యుయేషన్ ప్రారంభిస్తున్నామని, అందుకు సంబంధించిన కంట్రోల్ బండిల్ స్లిప్స్‌ని మాకు సరఫరా చేయాలని డేటాటెక్ మెథడెక్స్ అనే సంస్థకు 2021 నవంబర్ 25వ సీతారామాంజనేయులు లేఖ రాశారు. వాళ్లు సరఫరా చేసిన కంట్రోల్ బండిల్ స్లిప్స్‌కి చేయాల్సిన చెల్లింపులకు సంబంధించిన ప్రొసిడింగ్స్‌ను 2021, డిసెంబర్ 29న ఇచ్చారు. జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూంకి తరలించాలని, అందుకు తగిన పోలీసు భద్రత కావాలని నాటి గుంటూరు ఎస్పీకి 2021, డిసెంబర్ 3వ తేదీన సీతారామాంజనేయులు లేఖ కూడా రాశారు. హాయ్‌ల్యాండ్‌లో మాన్యువల్ వాల్యుయేషన్ చేయడానికి వచ్చిన అధికారులకు వసతి, భోజన సదుపాయాల కోసం హాయ్‌ల్యాండ్ (ఆవాస) రిసార్ట్‌కి రూ.20 లక్షలు చెల్లించారనేది వాస్తవం. స్ట్రాంగ్ రూం వద్ద భద్రతకు కర్నూలు నుంచి 32మంది కానిస్టేబుళ్లను 2021 డిసెంబర్ 5 నుంచి 2022 ఫిబ్రవరి వరకు పంపిన లిస్ట్ కూడా మా వద్ద ఉంది. ఇవే కాకుండా మేం వాల్యుయేషన్ పూర్తి చేశామని, దానికి సంబంధించిన పోస్ట్ వాల్యుయేషన్ చేయడానికి రావాలని 2022 ఫిబ్రవరి 2న డేటాటెక్ మెథడాలజీ సంస్థకు రామాంజనేయులు లేఖ కూడా రాశారు. ఈ లేఖలన్నీ తాను రాయలేదని నేటి ఇంటలిజెన్స్ డీజీ సీతారామాంజనేయులు చెప్పగలరా? జగన్‌కు చెందిన సాక్షి పత్రికలో సైతం 2022 ఫిబ్రవరిలో గ్రూప్ 1 ఫలితాలు విడుదల అవుతాయని అని రాశారు. పైన పేర్కొన్న ఆధారాలన్నీ విశ్వసించే కోర్టు సీతారామాంజనేయులు సెక్రటరీగా ఉన్నప్పుడు ఒకసారి మాన్యువల్ వాల్యుయేషన్ జరిగిందని నిర్ధారణకు వస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఈ ఆధారాలన్నీ మీడియాకు విడుదల చేస్తున్నామని పట్టాభి చెప్పారు.

మాన్యువల్ వాల్యుయేషన్ ఒక్కసారి (మార్చి 2022 లో) మాత్రమే చేశామని డిసెంబర్ 21 నుంచి ఫిబ్రవరి 2022 మధ్య ఎలాంటి వాల్యుయేషన్ చేయలేదని గౌతమ్ సవాంగ్ ఆదేశాల మేరకు ఏపీపీఎస్సీ అధికారులు హైకోర్టుకు రెండు సార్లు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారు. ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ సీవీ రమణయ్య మాన్యువల్ వాల్యూయేషన్ విషయంలో కోర్టును తప్పుదారి పట్టించేలా రెండు సార్లు అఫిడవిట్లు దాఖలు చేశారు. మొదటి అఫిడవిట్ పేరా 4 (1)లో 2021, డిసెంబర్- 2022 జనవరి మధ్య ఎలాంటి మాన్యువల్ మూల్యాంకనం జరగలేదని చెబుతూ సీతారామాంజనేయులు ఏపీపీఎస్సీ సెక్రటరీగా నిర్వహించిన మొదటి మాన్యువల్ వాల్యుయేషన్‌ను పూర్తిగా తొక్కి పెడుతూ కోర్టును తప్పుదారి పట్టించారు. ఇది కాక మరలా రెండవసారి జనవరి 2023 మరొక అఫిడవిట్ హైకోర్టులో దాఖలు చేసి తిరిగి అదే అబద్ధాన్ని వల్లె వేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2022 మార్చి 25 నుంచి ఒకేసారి అన్ని జాగ్రత్తలతో అత్యంత శాస్త్రీయంగా, సమర్థవంతంగా, సీసీ టీవీల పర్యవేక్షణలో మాన్యువల్ మూల్యాంకనం చేశామని తెలిపారు. తాము ఒక్కసారి మాత్రమే మాన్యువల్ వాల్యూయేషన్ చేశామని రెండవ అఫిడవిట్ ద్వారా కూడా కోర్టును దగా చేశారు. దీనికి ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ సమాధానం చెప్పాలి. ఒక ఐపీఎస్ అధికారిగా, మాజీ డీజీపీగా ఇంతగా దిగజారి కోర్టులను కూడా మోసగిస్తారా? ఇవన్నీ సీఎం జగన్, సజ్జల డైరక్షన్ లోనే జరిగాయని పట్టాభి అన్నారు.

### విచారణ జరిపిస్తాం

ఈ విధంగా 5 ఏళ్లలో జగన్ కనుసన్నల్లో ఉన్నత స్థాయి అధికారులు ఎన్ని అక్రమాలకు పాల్పడ్డారో, సీఎంవోకు ఎన్ని కోట్లు చేరవేశారో, వీళ్లు ఎన్ని కోట్లు తిన్నారో రాష్ట్ర ప్రజలు గమనించాలి. మధ్యప్రదేశ్ లో జరిగిన వ్యాపమ్ స్కామ్ కంటే, తెలంగాణలో జరిగిన టీఎస్‌పీఎస్సీ కుంభకోణం కంటే ఇది అతి పెద్ద భారీ కుంభకోణం, ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిపై విచారణ జరిపిస్తాం. దీనిలో సీఎం, గౌతమ్ సవాంగ్, సీతారామాంజనేయులు వంటి వారు ఎవరున్నా వదలం. బాధ్యులైన వారిని కటకటాల పాలు చేసి మన బిడ్డలకు న్యాయం చేస్తామని పట్టాభి స్పష్టం చేశారు.

# మహిళా ఓటర్లకు చీరల తాయిలాలు

- రూ. 3 కోట్ల విలువైన లక్ష చీరలు సిద్ధం చేసిన అనపర్తి వైసీపీ ఎమ్మెల్యే
- పంపిణీ చేసేలా వాలంటీర్లకు బెదిరింపులు
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు టీడీపీ నేత షరీఫ్ లేఖ

అమరావతి (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి వైసీపీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి రానున్న ఎన్నికల్లో చీరలు పంపిణీ చేసి మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు యత్నిస్తున్నారని, దీనిని అడ్డుకోవాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఈఓకు షరీఫ్ గురువారం ఒక లేఖ రాశారు. అనపర్తి వైకాపా ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి నియోజవర్గంలోని మహిళలకు లక్ష చీరలు పంచేందుకు సిద్ధమయ్యారని లేఖలో షరీఫ్ పేర్కొన్నారు. లక్ష చీరల విలువ దాదాపు మూడు కోట్ల రూపాయలు ఉంటుంది. చీరలు పంచే బాధ్యత వాలంటీర్లకు అప్పగించారు. చీరలను ఇప్పటికే వాలంటీర్లకు చేర్చారు. చీరలు సక్రమంగా పంచాలంటూ వాలంటీర్లను వైకాపా నాయకులు బెదిరిస్తున్నారు. దీనిపై అనపర్తి టీడీపీ ఇన్‌ఛార్జి రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. దీనిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలి. అనపర్తిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చూడాలని సీఈఓను షరీఫ్ కోరారు.

### ఇంటింటి ప్రచారంలో వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు

అనపర్తి వైసీపీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి. వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారంటూ సీఈఓకు షరీఫ్ మరో లేఖ రాశారు. దీనిని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 9, 10 వ తేదీల్లో



అనపర్తి, బిక్కవోలు మండలాల్లో ఆదిలక్ష్మి. వాలంటీర్లకు కొత్త దుస్తులు, గిఫ్టులు పంచారు. ఆదిలక్ష్మితో ఇంటింటి ప్రచారంలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. రాజకీయ నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం తీవ్ర అభ్యంతరకరం. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని సీఈఓను షరీఫ్ కోరారు.

# జగనన్న కాలనీల్లో భారీ కుంభకోణం

*మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి*

రాజమండ్రి (చైతన్యరథం): జగనన్న కాలనీల్లో భారీ కుంభకోణం జరిగిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రికే సిగ్గులేకుండా పూర్తికాని పనులను ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు. బూరుగుపూడిలో 500 ఎకరాల భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేసి కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. లేని ఇళ్ల స్థలాలుకు పట్టాలు పంపిణీ చేస్తున్నారని., చెల్లుబాటు కాని ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు.రాజమండ్రిలో రెండు లక్షల చీరలు పంపిణీ చేసి వైసీపీకి ఓట్లు వేయమని ప్రజలకు చెబుతున్నారని అన్నారు. ప్రజలంతా జగన్ పార్టీని ఛీ కొడుతున్నారని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ అవినీతిమయంగా మారిందని



మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌ను ఎందుకు బదిలీ చేయటం లేదని ప్రశ్నించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కలెక్టరేట్ అధికారులు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు ఇచ్చే తాయిలాలు తీసుకోవాలని... ఓటు మాత్రం వైసీపీకి వేయవద్దని అన్నారు. ఏడోసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి ధీమా వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# మహానాయకుడి నిర్విరామ ప్రయాణానికి నిండా 46 ఏళ్లు



**ప్రజాజీవన మార్గంలో ఆ మహానాయకుడి నిర్విరామ ప్రయాణానికి నిండా 46 ఏళ్లు. ఎదురు దెబ్బలు పాఠాలుగా, గాయాలు గుణపాఠాలుగా, సమస్యలు సంక్షోభాలే సానుకూలావకాశాలుగా మార్చుకొనే అసిధారావ్రతుడు. నిరాశా నిస్పృహలను దరిచేరనివ్వని ఆశావాహుడు. గెలుపోటములకు స్థితప్రజ్ఞుడు. నిర్విరామయోధుడు, అలుపెరుగని ధీరుడు.. నారా చంద్రబాబు నాయుడు.**

విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకొన్న చంద్రబాబు.. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుంచి గెలుపొంది 1978 మార్చి 15న శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంటే -చంద్రబాబు చట్టసభలోకి అడుగుపెట్టి నేటికి 46 ఏళ్లు. చంద్రబాబు రాజకీయ జీవితం వడ్డించిన విస్తరి కాదు. రాజకీయాల్లోకి వారసత్వంగా వచ్చిన వాడు కాదు. స్వతంత్ర వ్యక్తిగా వచ్చి మహోన్నత శక్తిగా ఎదిగిన చరిత్ర ఆయనది. కాంగ్రెస్ ఆదేశం మేరకు చంద్రగిరి నుండి పోటీ చేసి -ప్రజల్లో గుర్తింపు పొందిన జనతా పార్టీ అభ్యర్థి పట్టాభిరామచౌదరిని ఓడించి ఎమ్మెల్యే అయ్యారు. యువ నాయకుడిగా శాసనసభలో ప్రవేశించడమే గాకుండా, 28 ఏళ్ల వయస్సులోనే అంజయ్య కేబినెట్‌లో 1980 అక్టోబర్ 11న గ్రంథాలయాలు, సినిమాటోగ్రఫీ మంత్రిగా, 1982 ఫిబ్రవరి 24న భవనం వెంకట్రామ్ కేబినెట్‌లో చిన్న నీటి పారుదల శాఖామంత్రిగా, 1982 సెప్టెంబర్ 20న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కేబినెట్‌లో సాంకేతిక విద్యా శాఖామంత్రిగా పని చేశారు. తర్వాత 1983లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనుండి పోటీ చేసి అప్పటి తెలుగుదేశం ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. 1983లో ఎన్టీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, సహచరుల వత్తిడి మేరకు, ప్రజలకు మరింత సేవచేసే యోచనతో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ప్రస్తుతం -ఏడు పదులు దాటిన వయస్సు. అందులో 46 ఏళ్ల ప్రజాజీవితం ఆయనది. మూడుదఫాలు మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, మరో పదేళ్లు ప్రతిపక్షనేతగా, విభజన అనంతరం ఏర్పడిన నవ్యాంధ్రకు ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా, ఐదేళ్లుగా ప్రతిపక్ష నాయకుడుగా వున్నారు. ఇంత సుదీర్ఘకాలం ప్రజా నాయకుడిగా ఆయనతో పోల్చ దగ్గ నాయకుడు లేడు. కఠోర శ్రమ, క్రమశిక్షణ, విలువలతో కూడిన నియమబద్ధమైన జీవనశైలి ఆయనది. భావితరాల శ్రేయస్సు కోసం, నిరంతర ఆలోచనలతో, విన్నూత్న ప్రణాళికలు రూపొందించడంలో ఆయనకు ఆయనే సాటి. తన దార్శనికతతో తెలుగుజాతి భవితను తీర్చిదిద్దడమే కాకుండా సరికొత్త విధానాలతో నవ్య చరిత్రకు నాంది పలికి దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థి నాయకుడినుంచి రాష్ట్ర పరిపాలనా సారథి వరకు, దేశ రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలనుకొనే వారికి చంద్రబాబు ఒక పాఠ్యపుస్తకమని చెప్పాలి. రాష్ట్రాభివృద్ధి, తెలుగు ప్రజల సంక్షేమమే చంద్రబాబు ఉచ్వాస, నిశ్వాసలు. కఠోర శ్రమ, అకుంఠిత దీక్షకు చెరగని చిరునామా ఆయన. ప్రజల కోసం రెక్కలు ముక్కలు చేసుకొనే శ్రామికుడు. గాంధీజీ ఆశయాలను ఆలంబనగా చేసుకొని ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చిన అరుదైన నాయకుడు చంద్రబాబు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవ చిహ్నమైతే, చంద్రబాబు తెలుగువారి ఆత్మవిశ్వాస ప్రతీకగా నిలిచారు. తెలుగు ప్రజల ఉద్ధరణ కోసం నిరంతరం కృషి చేస్తున్న మహర్షి చంద్రబాబు. తెలుగు ప్రజలను ప్రగతి పథం వైపు నడిపించాలని తపన పడుతున్న నాయకుడు ఆయన.

నేటితరానికి చంద్రబాబు మార్గదర్శి. సరికొత్త లక్ష్యాలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుగుజాతికి అందించిన దార్శనికుడు. జాతి నిర్మాణంవైపు ప్రజల్ని జాగృతం చేసిన నేత. 46 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో అద్భుతమైన విజయాలను, మరెన్నో ఆటుపోట్లు చవిచూసినా చెక్కు చెదరని గుండె నిబ్బరం, మనోధైర్యం చంద్రబాబు సొంతం. పేదరికం లేని సమాజాన్ని సృష్టించాలన్నదే ఆయన ఆశయం. 46 ఏళ్లుగా తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన ప్రజా నాయకుడు.. అన్ని రాజకీయ పక్షాల వైఖరికి భిన్నంగా పరిపాలన చేసి తన విజన్‌తో అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. దేశంలోనే ఇంత అనుభవం ఉండి క్రియాశీలంగా ఉన్న నాయకులు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. ఏడు పదులు దాటిన వయస్సులోనూ నవ యువకులు కన్నా అధికంగా పని చెయ్యడం చంద్రబాబు ప్రత్యేకత. ఆయనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం, విశ్వాసమే విభజన అనంతరం నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారు. చంద్రబాబు పోరాట పటిమ అసాధారణమైనది. అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన కొద్దిమందిలో చంద్రబాబు ఒకరు. 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా.. అనతి కాలంలోనే ఘన విజయాలను సాధించారు. జన్మభూమి, శ్రమదానం, ప్రజలవద్దకు పాలన తదితర కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లోనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌ని పాలించిన ముఖ్యమంత్రులలో చంద్రబాబుది ప్రత్యేకమైన స్థానం. రాజకీయమంటే అధికారం కోసం ప్రాకులాడటం కాదు, రాజకీయమంటే ప్రజలకు సేవ చేసే అవకాశం పొందటమని విశ్వసించే వ్యక్తి ఆయన. అధికారంలోవున్నా, ప్రతిపక్షంలోవున్నా ప్రజలకు సేవచేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలో ఆయన ఎప్పుడూ విఫలం కాలేదు. సీఎం అంటే ప్రజలందరికీ చిరపరిచితంగా ఉంటారనే ధోరణి తెచ్చింది చంద్రబాబే. ఆయన 9 ఏళ్లకాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిరునామాగా మారింది. వినూత్న ఆలోచనలతో దార్శనికత ప్రదర్శించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఆధునీకరించారు. తెలుగు ప్రజలకు సంపద వృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాలను విస్తారంగా కల్పించిన ఘనత చంద్రబాబుదే. అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా ఆంధ్రలో ద్వారాలు తెరిచాడు. బిల్‌క్లింటన్, బిల్ గేట్స్, టోనీబ్లెయిర్ వంటి దిగ్గజాల నుంచి గౌరవం అందుకున్న రాజకీయ ప్రజ్ఞావంతుడు -చంద్రబాబు.

దేశ, రాష్ట్ర రాజకీయాలలో చంద్రబాబుది గొప్ప చరిత్ర. అధికారంలో వున్నా లేకున్నా, ఏదైనా అధికారిక పనుల్లో విదేశాలకు వెళ్ళినా, ఆఖరికి విమాన ప్రయాణంలో వున్నప్పుడూ ప్రజలకు సంబంధించిన అంశాలపైనే దృష్టి పెడతారు. ప్రతి పనినీ పవిత్ర యజ్ఞంగా భావిస్తారు. జాతీయ రాజకీయాలను కూడా చంద్రబాబు ప్రభావితం చేశారు. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు, ఆ తర్వాత ఎన్డీఏ ఏర్పాటుకు అంకురార్పణ చేసినవారిలో చంద్రబాబుదే కీలక పాత్ర. ఒకానొక దశలో ఆయన్ని ప్రధాని కావాలని పార్టీలన్నీ కోరినా తాను రాష్ట్రానికే అంకితమని స్పష్టం చేసిన మహా నాయకుడు. దేశ ప్రధానుల నియామకంలో రెండుసార్లు ముఖ్యపాత్ర వహించారు. రాష్ట్రపతులుగా కెఆర్ నారాయణయన్, అబ్దుల్ కలాంను ప్రతిపాదించటంలో ముఖ్య భూమిక పోషించారు. ఆయన ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు యావత్ భారతదేశాన్నేకాక, ప్రపంచ ఆర్థిక నిపుణులనూ ఆకర్షించాయి. జంట నగరాలకుతోడు సైబరాబాద్ అనే నగరాన్ని సృష్టించి ఆంధ్రుల రాజధానికి ప్రపంచపటంలో గుర్తింపు తెచ్చారు. విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు వల్ల ఎంతోమంది యువతీ యువకులు విదేశాల్లో స్థిరపడి ఉన్నత స్థానాల్లో నిలబడేలా చేసింది. నేడు తెలుగువారు ప్రపంచం నలుమూలలా వృత్తి, ఉద్యోగాలలో రాణించి పారిశ్రామికవేత్తలుగా ఎదిగారంటే అది చంద్రబాబు దార్శనికత వల్లనే. మహిళలను ప్రబల శక్తిగా మలచడంలో చంద్రబాబు దేశంలో ఒక నిశ్శబ్ద విప్లవం సృష్టించారు. మహిళా సాధికారత సాధించాలని స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో బిజినెస్ స్కూలు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు, రోడ్ల విస్తరణవంటి కార్యక్రమాలతో రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టించారు. ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు ఎనలేని ప్రోత్సాహం అందించారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను శ్రేయోదాయక అభివృద్ధి దిశగా నడిపించేందుకు చంద్రబాబు తనను తాను సమర్పించుకొన్నారనే చెప్పాలి. 2019 ఎన్నికల్లో ఓటమి చెంది ప్రతిపక్ష స్థానంలోకి వచ్చినా పట్టువదలని విక్రమార్కుడిలా గడిచిన అయిదేళ్లుగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై గాంధేయ మార్గంలో ఏడు పదులు దాటిన వయస్సులోనూ ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తన వయసును, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిత్యం ప్రజల కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారు. అందుకే 46 ఏళ్ల క్రితం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి చట్టసభలోకి అడుగుపెట్టి జాతికోసం, ప్రగతి కోసం నిరంతరం శ్రమిస్తున్న మహా నాయకుడు చంద్రబాబు. అలాంటి మహోన్నత నాయకునికి -తెలుగు ప్రజల తరపున, ప్రపంచవ్యాప్తంగా వున్న కోట్లాది అభిమానుల తరపున అభినందనలు,శుభాకాంక్షలు.



– నీరుకొండ ప్రసాద్

# 34 మందితో టీడీపీ రెండో జాబితా విడుదల

- బగ్గు, పల్లా, బుచ్చయ్యచౌదరి, ఆనంలకు సీట్లు ఖరారు
- నజీర్, చింతమనేని, ముప్పిడిలకు టిక్కెట్లు
- పరుపుల సత్యప్రభ, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలతోపాటు ఏడుగురు మహిళలు
- మద్దిపాటితోపాటు ఐదుగురు ఎస్సీలు, రంపచోడవరం(ఎస్టి)లో మిర్యాల శిరీష్
- మొత్తం 128 స్థానాలకు అభ్యర్థుల ఖరారు

అమరావతి,చైతన్యరథం: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే 34 మంది అభ్యర్థుల పేర్లను తెలుగుదేశం పార్టీ నిన్న విడుదల చేసింది. ఈమేరకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రెండో జాబితాను గురువారం నాడు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇప్పటికే గత నెల 24వ తేదీన 94 మందితో తొలి జాబితాను ప్రకటించిన రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కల్గించిన చంద్రబాబు రెండో జాబితాలో 19 పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో 34 మందికి శాసనసనసభకు పోటీ చేసే అవకాశం కల్పించారు. పొత్తుల్లో భాగంగా టీడీపీకి కేటాయించిన మొత్తం 144 స్థానాల్లో ఇప్పటి వరకు 128 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మరో 16 మంది అభ్యర్థులను ఇంకా ప్రకటించాల్సి ఉంది. పొత్తుల్లో భాగంగా జనసేన, బీజేపీకి కలిపి 31 సీట్లను కేటాయించగా అందులో జనసేన 21 స్థానాల్లో, బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. " వచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజల ముందు ఉంచడం జరిగింది. ఇప్పుడు మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీ ముందుకు తెచ్చాం. అభ్యర్థుల ఎంపికలో ఎప్పటిలాగే, ఈ జాబితాలో కూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చాం. టీడీపీ అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను" అని చంద్రబాబు 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.



**బగ్గు రమణమూర్తి**
పార్లమెంట్ : శ్రీకాకుళం
నియోజకవర్గం : నరసన్నపేట



**పల్లా శ్రీనివాసరావు**
పార్లమెంట్ : విశాఖపట్నం
నియోజకవర్గం : గాజువాక



**కెఎస్ఎన్ఎస్ రాజు**
పార్లమెంట్ : అనకాపల్లి
నియోజకవర్గం : చోడవరర




**పైలా ప్రసాద్**
పార్లమెంట్ : అనకాపల్లి
నియోజకవర్గం : మాడుగుల



**వరుపుల సత్యప్రభ**
పార్లమెంట్ : కాకినాడ
నియోజకవర్గం : ప్రత్తిపాడు



**వాసంశెట్టి సుభాష్**
పార్లమెంట్ : అమలాపురం
నియోజకవర్గం :రామచంద్రపురం



**గోరంట్ల బుచ్చయ్య చౌదరి**
పార్లమెంట్ : రాజమండ్రి
నియోజకవర్గం : రాజమండ్రిరూరల్



**ముప్పిడి వెంకటేశ్వరావు**
పార్లమెంట్ : రాజమండ్రి
నియోజకవర్గం :కొవ్వూరు (ఎస్సీ)



**మద్దిపాటి వెంకటరాజు**
పార్లమెంట్ : రాజమండ్రి
నియోజకవర్గం: గోపాలపురం(ఎస్సీ)



**మిరియాల శిరీష**
పార్లమెంట్ : అరకు
నియోజకవర్గం : రంపచోడవరం



**చింతమనేని ప్రభాకర్**
పార్లమెంట్ : ఏలూరు
నియోజకవర్గం : దెందులూరు



**భాష్యం ప్రవీణ్**
పార్లమెంట్ : నరసరావుపేట
నియోజకవర్గం : పేదకూరపాడు



**యరపతినేని శ్రీనివాసరావు**
పార్లమెంట్ : నరసరావుపేట
నియోజకవర్గం : గురజాల



**పిడుగురాళ్ల మాధవి**
పార్లమెంట్ : గుంటూరు
నియోజకవర్గం : గుంటూరు వెస్ట్



**మహమ్మద్ నజీర్**
పార్లమెంట్ : గుంటూరు
నియోజకవర్గం :గుంటూరు ఈస్ట్



**కందుల నారాయణరెడ్డి**
పార్లమెంట్ : ఒంగోలు
నియోజకవర్గం : మార్కాపురం



**ముత్తుమూల అశోక్‌రెడ్డి**
పార్లమెంట్ : ఒంగోలు
నియోజకవర్గం : గిద్దలూరు



**ఆనం రామనారాయణరెడ్డి**
పార్లమెంట్ : నెల్లూరు
నియోజకవర్గం : ఆత్మకూరు



**వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**
పార్లమెంట్ : నెల్లూరు
నియోజకవర్గం : కోవూరు



**ఇంటూరి నాగేశ్వరరావు**
పార్లమెంట్ : నెల్లూరు
నియోజకవర్గం : కందుకూరు



**కురుగొండ్ల లక్ష్మిప్రియా**
పార్లమెంట్ : తిరుపతి
నియోజకవర్గం : వెంకటగిరి



**కోనేటి ఆదిమూలం**
పార్లమెంట్ : తిరుపతి
నియోజకవర్గం: సత్యవేడు(ఎస్సీ)



**బొజ్జల సుధీర్‌రెడ్డి**
పార్లమెంట్ : తిరుపతి
నియోజకవర్గం : శ్రీకాళహస్తి



**గిత్త జయసూర్య**
పార్లమెంట్ : నంద్యాల
నియోజకవర్గం : నందికొట్కూరు(ఎస్సీ)



**పుత్తా చైతన్యరెడ్డి**
పార్లమెంట్ : కడప
నియోజకవర్గం : కమలాపురం



**వరదరాజులరెడ్డి**
పార్లమెంట్ : కడప
నియోజకవర్గం : ప్రొద్దుటూరు



**జయనాగేశ్వరరెడ్డి**
పార్లమెంట్ : కర్నూలు
నియోజకవర్గం : ఎమ్మిగనూరు



**రాఘవేంద్రరెడ్డి**
పార్లమెంట్ : కర్నూలు
నియోజకవర్గం : మంత్రాలయం



**పల్లె సింధూరారెడ్డి**
పార్లమెంట్ : హిందూపూర్
నియోజకవర్గం : పుట్టపర్తి



**కందికుంట యశోదాదేవి**
పార్లమెంట్ : హిందూపూర్
నియోజకవర్గం : కదిరి

చైతన్యరథం



**చల్లా రామచంద్రారెడ్డి(బాబు)**
పార్లమెంట్ : రాజంపేట
నియోజకవర్గం : పుంగనూరు



**షాజహాన్ బాషా**
పార్లమెంట్ : రాజంపేట
నియోజకవర్గం : మదనపల్లి



**పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)**
పార్లమెంట్ : చిత్తూరు
నియోజకవర్గం : చంద్రగిరి



**డాక్టర్ కలికిరి మురళి మోహన్**
పార్లమెంట్ : చిత్తూరు
నియోజకవర్గం : పూతలపట్టు(ఎస్సీ)

### అభ్యర్థుల విద్యార్హత

| విద్యార్హత | సంఖ్య |
|---|---|
| పిహెచ్‌డి | 01 |
| పోస్ట్ గ్రాడ్యుయేట్ | 11 |
| గ్రాడ్యుయేట్ | 09 |
| ఇంటర్మీడియట్ | 08 |
| 10th & బిలో | 05 |
| మొత్తం | 34 |

### అభ్యర్థుల వయస్సు

| క్ర.సం. | వయస్సు | సంఖ్య |
|---|---|---|
| 1 | 25 - 35 | 02 |
| 2 | 36 - 45 | 08 |
| 3 | 46 - 60 | 19 |
| 4 | 61 - 75 | 03 |
| 5 | 75+ | 02 |
| | మొత్తం | 34 |

### పురుషులు / మహిళలు

| క్ర.సం. | పురుషులు/మహిళలు | సంఖ్య |
|---|---|---|
| 1 | పురుషులు | 27 |
| 2 | మహిళలు | 07 |
| | మొత్తం | 34 |

# సీఎంకు ఓటుతో బుద్ధి చెప్పెడానికి ప్రజలు సిద్ధం

*దుష్టపరిపాలనను అంతమొందించడానికే మూడు పార్టీలు కలిశాయి*

*పులివెందులలో సైతం వైసీపీని ఓడిస్తాం : బీటెక్ రవి*



పులివెందుల (చైతన్యరథం): రాష్ట్రంలో నెలకొన్న దుష్టపరిపాలనను అంతమొందించడానికి మూడు పార్టీల నేతలు చర్చించినట్లు బీటెక్ రవి తెలిపారు. సీఎం జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక్కడ 8 వేల ఇళ్లు నిర్మిస్తే, అందులో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. కేంద్రం ఇచ్చే సంక్షేమ పథకాలను సీఎం జగన్ తాను ఇస్తున్నట్లుగా చెప్పుకుంటున్నారని బీటెక్ రవి విమర్శించారు. ఎన్నికలు రానున్న నేపథ్యంలో పులివెందులలో మెడికల్ కళాశాలను సీఎం హడావిడిగా ప్రారంభించారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండానే మెడికల్ కళాశాలను ప్రారంభించారని ఆరోపించారు. మెడికల్ కళాశాలకు అనుమతులు వచ్చి ఉంటే వాటిని మీడియాకు చూపించాలని తాము ప్రశ్నించామన్నారు. ఇదే అంశంపైమున్సిపల్ చైర్మన్ స్పందించారని, తాము ప్రారంభించింది మెడికల్ కాలేజీ కాదు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అని చెబుతారని బీటెక్ రవి ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు ఎన్నికల సమయంలో ప్రజలకు మాయ మాటలుచెప్పి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బీటెక్ రవి అన్నారు. వైసీపీ చేసే అక్రమాలను ప్రధాని నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలపై దౌర్జన్యాలను అడ్డుకొని, స్వేచ్ఛాయిత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అందరం కలిసికట్టుగా పోరాడుతామన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయమని రవి వ్యాఖ్యానించారు. పులివెందులలో అభివృద్ధి పేరిట అక్రమాలు జరిగాయాని బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి ఆరోపించారు. వాటర్ ట్యాంక్, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఇలా ఎన్నికల కోసం ప్రారంభోత్సవాలు చేశారని తెలిపారు. గతంలో బస్టాండ్ నిర్మిస్తే పెచ్చులు ఊడిపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చే సబ్సిడీ కూడా ఇవ్వడం లేదని శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో సామాన్య ప్రజలు, రైతులు, వ్యాపారులను సీఎం జగన్ మోసం చేశారని అన్నారు. ఇక్కడ గత నలభై సంవత్సరాలుగా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితులు లేవని శశిభూషణ్ రెడ్డి ఆరోపించారు.

## రాబందుల కంటే హీనంగా జగన్‌రెడ్డి తయారయ్యాడు

*ప్రమాద మరణాన్ని కూడా రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటు*

*టీడీపీ నేత వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజం*



విజయవాడ (చైతన్యరథం): ఒక చావును వాడుకుని పార్టీ పెట్టారు. బాబాయి చావుని వాడుకుని అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మళ్లీ అధికారం కోసం ఒక బీసీ బిడ్డను బలిచ్చారు. ఇలా ఎంత మంది ప్రాణాలతో ఆడుకుంటావ్ జగన్ రెడ్డీ అని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత మితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు. బీసీ బిడ్డను బలిచ్చి, బీసీల జీవితాల్లో వెలుగులు నింపే చంద్రబాబుపై నిందలేస్తున్న జగన్ రెడ్డిని అధఃపాతాళానికి తొక్కే బాధ్యత ప్రతి బీసీ బిడ్డా తీసుకోవాలన్నారు. ఈ నెల7వ తేదీన ప్రమాదం జరిగితే, ఆమె 11వ తేదీ వరకు చికిత్స తీసుకుంటూ మరణించింది. దాన్ని కూడా ప్రతిపక్షాలకు అంటగట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం. జగన్ రెడ్డి తీరు చూస్తుంటే రాబందులే కాస్త నయం అనిపిస్తోంది. చచ్చాక పీక్కుతినే రాబందుల కంటే దారుణంగా జగన్ వ్యవహరిస్తున్నాడు. 7వ తేదీ నుండి 11 వరకు ఎందుకు పట్టించుకోలేదో సమాధానం జగన్ రెడ్డి చెప్పాలి. జగన్ రెడ్డి సభల్లోని గ్రాఫిక్స్ మాయాజాలం బయటపడింది. జనం నుండి స్పందన కరువైంది. తల్లీ, చెల్లెళ్లు తిరుగుబాటు మొదలు పెట్టారు. దీంతో దిక్కులేని స్థితిలో ఒక బీసీ బిడ్డను బలిచ్చారు. ఇదంతా ముందస్తుగా చేసుకున్న ప్రణాళిక ప్రకారమే జరిగిందనేది స్పష్టమవుతోంది. గతంలో వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించి సాక్షి మీడియాలో ప్రముఖంగా వార్తలు వేశారు. తర్వాత దాన్ని చంద్రబాబుకు ఆపాదించారు. ఇప్పుడు కూడా ప్రమాదవశాత్తు జరిగిందని ఎఫ్ఐఆర్ లో ఉంటే... దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు. అధికారం కోసం ఎంత మంది ప్రాణాలు తీస్తావ్ జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు. బీసీ బిడ్డ చావును రాజకీయం చేస్తావా? నీ బండారం మొత్తం బట్టబయలైంది. రేపు ఎన్నికల్లో బీసీలంతా ఏకమై నిన్ను అధఃపాతాళానికి తొక్కడం తథ్యమని వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు.

# రూ.965 కోట్ల ఎన్నికల బాండ్లు కొన్న మేఘా కంపెనీ

- *గత ఐదేళ్లలో వైసీపీకి రూ.332 కోట్లు*
- *టీడీపీకి రూ.205 కోట్లు* ◆ *జనసేనకు రూ.17 కోట్లు*
- *బాండ్ల వివరాలను బహిర్గతం చేసిన ఈసీ*

న్యూఢిల్లీ: ఎస్‌బీఐ అందజేసిన ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నాడు తన వెబ్‌సైట్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచింది. రెండు పార్ట్‌లుగా ఉంచిన ఈ వివరాల్లో ఒక దాంట్లో 2019 ఏప్రిల్ నుండి 2024 జనవరి వరకు ఎన్నికల బాండ్లను కొన్న కంపెనీలు, రెండో పార్ట్‌లో వివిధ రాజకీయ పార్టీలకు వచ్చిన విరాళాల వివరాలను ఉంచారు. వీటిల్లో అత్యధిక భాగం బీజేపీకి లభించగా ఆ తర్వాత స్థానాల్లో టీఎంసీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, వైసీపీ ఉన్నాయి. అయితే ఏ కంపెనీ ఎన్నికల బాండ్లు ఏ పార్టీలకు వెళ్లాయి అనే స్పష్టమైన వివరాలు అందులో లేవు. వెబ్‌సైట్‌లో ఉంచిన వివరాల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కంపెనీల్లో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాక్చర్స్ లిమిటెడ్ కంపెనీ అత్యధికంగా 965 కోట్ల రూపాయల ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ కంపెనీలన్నీ కలిసి ఈ ఐదేళ్లకాలంలో దాదాపు 1500 కోట్ల రూపాయల ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయగా అందులో దాదాపు 65 శాతం బాండ్లను మేఘా ఇంజనీరింగ్ కంపెనీనే కొనుగోలు చేసింది. ఆ తర్వాత స్థానంలో యశోదా హాస్పిటల్స్ 147 కోట్ల రూపాయలు, రెడ్డిస్ ల్యాబోరేటరీస్ రూ.80 కోట్లు, హెటిరో గ్రూపు రూ. 60 కోట్లు, నవయుగ కంపెనీ రూ.60 కోట్లు, అరబిందో ఫార్మా రూ.56 కోట్లు, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ రూ.40 కోట్లు, నాట్కో ఫార్మా 25 కోట్లు, దివీస్ ల్యాబ్స్ రూ. 20 కోట్లు, భారత్ బయోటెక్ రూ. 10 కోట్లు, సాగర్ సిమెంట్స్ రూ.2.5 కోట్ల రూపాయల బాండ్లను కొనుగోలు చేశాయి. ఇక వివిధ పార్టీలకు బాండ్ల ద్వారా వచ్చిన విరాళాలను చూస్తే ఏపీలోని పార్టీల్లో వైసీపీకి అత్యధికంగా రూ.332 కోట్ల రూపాయలు లభించగా టీడీపీకి రూ.205 కోట్ల రూపాయలు లభించాయి. టీడీపీకి ఈ ఏడాది జనవరి మాసంలోనే దాదాపుగా 110 కోట్ల రూపాయలు రావడం గమనార్హం. ఇక జనసేనపార్టీకి రూ.17 కోట్ల రూపాయలు విరాళాలుగా వచ్చాయి.

## గిరిజన ఉద్యోగుల ద్రోహమే జగన్ రెడ్డి ప్రభుత్వ విధానం

*- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్ ధ్వజం*



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గిరిజన ఉద్యోగులు ఎన్నడూ లేనంతగా అన్యాయానికి గురయ్యారని వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ధ్వజమెత్తారు. గిరిజన వ్యతిరేక విధానాలతో పాలన సాగించిన జగన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో గిరిజన ఓటు దెబ్బేంటో రుచి చూడబోతున్నారని ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల సంక్షేమమే అజెండాగా గత తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తే.. జగన్‌రెడ్డి వారిని మోసం చేయడమే విధానంగా పెట్టుకున్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు 43శాతం ఫిట్మెంట్ ఇస్తే.. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని రివర్స్ చేసిందని మండిపడ్డారు. సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి జగన్‌రెడ్డి మడమ తిప్పాడన్నారు. సిపిఎస్‌పై అవగాహన లేక జగన్ రెడ్డి హామీ ఇచ్చాడని తన పెద పాలేరు సజ్జల రామకృష్ణారెడ్డితో చెప్పించిన విధానం చూస్తే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఏవిధంగా మోసం చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలని నరహరి ప్రసాద్ కోరారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి జీపిఎస్ అనే కొత్త విధానాన్ని తీసుకువచ్చి మరో కొత్త మోసానికి తెరలేపారన్నారు. గిరిజన ఉద్యోగులకు ఇవ్వాల్సిన కరువు భృత్యం జాప్యం చేస్తూ గిరిజనుల ఉసురు పోసుకుంటోదని అన్నారు. ఏ ప్రభుత్వమైనా పీఆర్సీ కమిటీ ఆధారంగా ఫిట్‌మెంట్లను నిర్దేశిస్తుంది. కానీ, ఈ దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం చరిత్రలో మొట్ట మొదటిసారి పీఆర్సీ నివేదిక ఆధారంగా కాకుండా ఆఫీసర్స్ కమిటీ నివేదిక ఆధారంగా ఫిట్‌మెంట్ నిర్ణయించింది. ఐఆర్ 27 శాతం కంటే తక్కువగా 23 శాతం ఫిట్మెంట్ ఇచ్చి ఉద్యోగుల జీతాల్లో కోత కోసిన ముఖ్యమంత్రి దేశంలో జగన్ రెడ్డి ఒక్కడే అని ఎద్దేవా చేశారు. ఉద్యోగులు వారి అవసరాల నిమిత్తం.. పిల్లల పెళ్లిళ్లు, చదువులు, ఆరోగ్య అవసరాలకు దాచుకున్న జీపిఎఫ్ సొమ్ములను సైతం వారికి తెలియకుండా దోచుకున్న గిరిజన ద్రోహి జగన్‌రెడ్డి. గిరిజన ఉద్యోగులు వారు దాచుకున్న నిధుల కోసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి జగన్‌రెడ్డి తీసుకొచ్చారు. హెచ్ఆర్‌ను సెక్రటరీయేట్ ఉద్యోగులకు 30 నుంచి 24 శాతానికి, ఇతర ఉద్యోగులకు 20 శాతంనుంచి 16 శాతానికి తగ్గించి ప్రభుత్వ ఉద్యోగులకు తీరని అన్యాయం చేసిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ అని నరహరి వరప్రసాద్ విమర్శించారు.

## టూకీగా..

### వాహనదారులకు శుభవార్త

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గింపు

న్యూఢిల్లీ: దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇంధన ధరలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించింది. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.2 తగ్గిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తగ్గిన ధరలు శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి అమలులోకి రానున్నాయి. కాగా మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్పీజీ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం రూ.100 తగ్గించింది. ఇదే బాటలో పెట్రోల్, డీజిల్ ధరలనూ తగ్గిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది.

గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగిపోవటంతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోంది. నిత్యావసర వస్తువుల ధరలు సైతం పెరగటంతో జలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తగ్గిన ఇంధన ధరలు కాస్త ఉపశమనం కలిగిస్తాయని చెప్పవచ్చు.

### అమరావతిలో

## యూ-1 జోన్ ఎత్తివేసిన ప్రభుత్వం

అమరావతి: మరి కొన్ని రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏపీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఎలాంటి షరతులు లేకుండా అమరావతిలో యూ-1 జోన్ ఉపసంహరించుకుంది. యూ-1 జోన్ ఎత్తివేస్తున్నట్టు నేడు గెజిట్ విడుదల చేసింది. అమరావతి ప్రాంతంలోని 178 ఎకరాల భూమిని రాజధాని అవసరాల నిమిత్తం నాడు యూ-1 జోన్ గా ప్రకటించారు. యూ-1 జోన్ లో ఉన్న ఆస్తుల అమ్మకం, కొనుగోలు, ఆ భూముల రిజిస్ట్రేషన్లు నిషిద్ధం. తాము అధికారంలోకి వచ్చాక యూ-1 జోన్ ఎత్తివేస్తామని 2019 ఎన్నికల వేళ వైసీపీ హామీ ఇచ్చింది. యూ-1 జోన్ ఎత్తివేత కోసం రైతులు 140 రోజుల పాటు దీక్ష చేపట్టారు. ఇటీవలే జయహో బీసీ సభలోనూ టీడీపీ అధినేత చంద్రబాబు యూ-1 జోన్ అంశాన్ని ప్రస్తావించారు. అధికారంలోకి రాగానే యూ-1 జోన్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా ఇదే హామీ ఇచ్చారు. అయితే, ఈలోపే వైసీపీ సర్కారు యూ-1 జోన్ ను వెనక్కి తీసుకుంది.

## 15 మందిపై నుంచి దూసుకుపోయిన కారు

***యువతి మృతి..***

***మరికొందరికి గాయాలు***

ఢిల్లీ: ఢిల్లీలో మద్యం మత్తులో ఓ కారు డ్రైవర్ 15 మందిపై నుంచి దూసుకుపోయాడు. ఈ ఘటనలో ఓ యువతి ప్రాణాలు కోల్పోగా మిగతావారు తీవ్రంగా గాయపడ్డారు. ఈస్ట్ ఢిల్లీలోని ఘాజీపూర్‌లో బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితుడిని పట్టుకున్న స్థానికులు పోలీసులకు అప్పగించారు. చనిపోయిన మహిళను యూపీలోని ఘజియాబాద్‌కు చెందిన 22 ఏళ్ల సీతాదేవిగా గుర్తించారు. గాయపడిన వారిని లాల్‌బహదూర్‌శాస్త్రి ఆసుపత్రికి తరలించారు. పూర్తిగా మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ రాత్రి 9.30 గంటల సమయంలో రద్దీగా ఉన్న బుద్ద్ బజార్ ప్రాంతంలో జనాన్ని తొక్కించుకుంటూ పోయాడు.

కారు ఒక్కసారిగా అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లడం అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు డ్రైవర్‌ను పట్టుకుని చితకబాదారు. కారును ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, పోలీసులను స్థానికులు ఘెరావ్ చేసి రోడ్డును దిగ్బంధించారు. దీంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పి వారిని చెదరగొట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉండాల్సిందే

***కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు - ఈసీ కళ్లుకప్పేందుకేనా?***

అమరావతి: వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉండాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆదేశాలు జారీ చేశారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికలతో ముడిపడిన ఎలాంటి ప్రక్రియలోనూ పాల్గొనకూడదని ఆదేశాల్లో స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నుంచి తక్షణమే వాలంటీర్లను తొలగించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ఈసీ మార్గదర్శకాలు ఉల్లంఘనే అని స్పష్టం చేశారు. పోలింగ్ ఏజెంట్లుగానూ వాలంటీర్లు ఉండరాదని ఆదేశాల్లో స్పష్టం చేశారు.

ఇలాఉంటే సీఎస్ ఆదేశాల్లో చిత్తశుద్ధిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాలంటీర్ల సేవలను వైసీపీ ప్రభుత్వం ఇష్టారీతిన దుర్వినియోగం చేస్తోందంటూ టీడీపీ కొంతకాలంగా తీవ్రస్థాయిలో పోరాడుతోంది. వాలంటీర్ల దుర్వినియోగంపై పలువురు టీడీపీ నేతలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదులు కూడా చేశారు. ఎన్ని విమర్శలు వచ్చినా లెక్కచేయకుండా ముఖ్యమంత్రి జగన్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయాల్సిందేనని బహిరంగంగానే చెబుతున్నారు. వాలంటీర్లకు తాయిలాలు, నగదు పంచుతున్నారు. ప్రజలను ప్రలోభపెట్టేందుకు,ప్రభుత్వ పథకాలు రావని బెదిరించేందుకు సైతం వాలంటీర్లను వైసీపీ నేతలు వినియోగించుకుంటున్నారు. ఈపరిస్థితుల్లో సిటిజన్స్‌ఫర్ డెమోక్రసీ,తదితర స్వచ్ఛందసంస్థలు, మరికొందరు వ్యక్తులు వాలంటీర్ వ్యవస్థ దుర్వినియోగంపై హైకోర్టులో వ్యాజ్యాలు వేశారు. ఈ విషయంలో తగు ఆదేశాలు జారీ చేయాలంటూ హైకోర్టు సైతం ఎన్నికల సంఘానికి సూచించింది. ఆ నేపథ్యంలో ఎన్నికల సంఘం కళ్లుకప్పేందుకు సీఎస్ ఆదేశాలు జారీ చేసినట్లుగానే పలువురు భావిస్తున్నారు. సీఎస్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతాయనేది అనుమానమే.

# విశాఖ ఉక్కు కొనుగోలు యోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా?

***- ఏజీని ప్రశ్నించిన హైకోర్టు***

***- కేఏ పాల్ పిటిషన్‌పై విచారణ***

అమరావతి: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక ప్రశ్నలు సంధించింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన ఏదశలో ఉంది, ఉక్కు పరిశ్రమకు చెందిన భూములను విక్రయించారా, భూములు విక్రయిస్తే ఎన్ని ఎకరాలు విక్రయించారు.. వివరాలు ఇవ్వాలని ఉక్కు పరిశ్రమ సీఎండీని హైకోర్టు ఆదేశించింది. విశాఖ ఉక్కు కొనుగోలు యోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని అడ్వొకేట్ జనరల్ (ఏజీ)ను ప్రశ్నించింది. భూముల విక్రయ దస్త్రాలు కోర్టు ముందుంచాలని పిటిషనర్‌కు సూచిస్తూ, విచారణను ఈనెల 22కు వాయిదా వేసింది.

## ప్రత్తిపాటి శరత్‌కు బెయిల్ మంజూరు

విజయవాడ: మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు ప్రత్తిపాటి శరత్ కు ఊరట లభించింది. పన్ను ఎగవేత అంశంలో మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో ప్రత్తిపాటి శరత్ కు గురువారం బెయిల్ లభించింది. విజయవాడ ఒకటో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు శరత్‌కు బెయిల్ మంజూరు చేసింది. రూ.25 వేల చొప్పున రెండు పూచీకత్తులతో బెయిల్ ఇచ్చారు. జీఎస్టీ ఎగవేత, నకిలీ ఇన్ వాయిస్ లతో నిధులు మళ్లించారన్న అభియోగాలతో ఇటీవల విజయవాడ మాచవరం పోలీసులు ప్రత్తిపాటి శరత్ ను అరెస్ట్ చేశారు.

శరత్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ ను విజయవాడ ఒకటో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు తిరస్కరించగా, పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, శరత్ ను కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదంటూ ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

# కాపు కాసిందే జగన్...

*- సాక్షి వార్త*

## నిప్పులాంటి నిజం



***కాపు ద్రోహి ఎవరు.?***

- కాపులకు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన 5శాతం రిజర్వేషన్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం ద్వారా విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలను దూరం చేశారు. ఇది కాపుల గొంతు కోయడమే. బ్రిటీష్ ప్రభుత్వం కాపు రిజర్వేష న్లు తీసుకొస్తే... నీలం సంజీవ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తొలగించారు. దామోదరం సంజీవయ్య కాపు రిజర్వేషన్లు పునరుద్ధరించగా.. కాసు బ్రహ్మానందరెడ్డి రద్దుచేశారు. తిరిగి... చంద్రబాబు నాయుడు కాపు రిజర్వేషన్లు తీసుకొస్తే.. జగన్‌రెడ్డి రద్దు చేసి వారి గొంతు కోశారు.
- కాపు కార్పొరేషన్ ద్వారా కాపు యువతకు అందాల్సిన 45వేల రుణాలను రద్దు చేశారు. కాపుల్లో వ్యతిరేకత పెరగకుండా ఉండేం దుకు కాపు నేస్తం అంటూ కొత్త మోసానికి తెరలేపారు. ఇప్పుడు ఏటా రూ.15వేల చొప్పున అంటే నాలుగేళ్లు మాత్రమే ఇచ్చారు. కాపులకు రూ.2వేల కోట్లుతో బడ్జెట్ అంటూ..ఆర్భాటంగా ప్రక టించుకుని.. సొమ్ము మొత్తాన్ని మళ్లించారు.

***తెలుగుదేశం హయాంలోనే కాపు అభ్యున్నతి***

- విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు పోరాడుతున్న కాపులకు 5% రిజ ర్వేషన్లు కల్పించి టీడీపీ భరోసా ఇచ్చింది.2014 మార్చిలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఒక సామాజిక వర్గానికి బి.సి. స్టేటస్ కల్పించాలి అంటే ముందుగా రాష్ట్ర స్థాయిలో రిజర్వేషన్ కల్పించాలి. కాపులకి బి.సి. రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీం కోర్టు తీర్పును తు.చ తప్పకుండా అమలు చేశాం. నిర్ణీత గడువుతో 2016 జనవరి 16న బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేశాం.
- బీసీ కమిషన్‌ను నియమించి భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూశాం. కేంద్రం ప్రకటించిన 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో 5శాతం రిజర్వేషన్లను ఆర్థికంగా వెనుకబడిన కాపులకు కేయించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. బీసీల్లోని ఏ ఒక్కరికి నష్టం జరగకుండా కొత్తగా "ఎఫ్" కేటగిరిని చేర్చి 5 శాతం రిజర్వేషన్ కల్పించాం.
- కాపులకు శాశ్వత ప్రయోజనం కలిగించాలనే లక్ష్యంతో ఎన్నికల హామీల్లో భాగంగా కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3100 కోట్ల నిధులు కాపుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది చంద్రబాబు ప్రభుత్వం. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 1,413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం.
- ఉప ముఖ్యమంత్రి పదవి కాపు నాయకునికి ఇచ్చాం. ప్రతి జిల్లాలో రూ.5 కోట్లతో కాపు భవన్ నిర్మించాం. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడి కాపులకు రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. కాపులకు రిజర్వేషన్ అంశాన్ని పార్లమెంటు సాక్షిగా మోడీని ప్రశ్నించాల్సి వస్తుందన్న భయంతో వైసీపీ ఎంపీలు దొంగ రాజీనామాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి కాపు రిజర్వేషన్ కేంద్రం పరిధిలోనిదంటూ చేతులెత్తేసి.. అధికారంలోకి వచ్చీ రాగానే.. తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన 5శాతం రిజర్వేషన్‌ను కూడా రద్దు చేశారు.
- ఇచ్చిన రిజర్వేషన్‌ను ఎత్తేసి.. కాపుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామంటూ అబద్ధాలు చెబుతూ కాపు సామాజిక వర్గం మొత్తాన్ని మోసం చేస్తున్నారు. అసలు కాపులకు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌ను ఎత్తివేయడానికి ఇంత వరకు స్పష్టమైన కారణాన్ని చెప్పకుండా.. రిజర్వేషన్ కల్పించడాన్నే తప్పుబట్టడం ద్రోహం చేయడమే.

***రిజర్వేషన్ల సాధన సమితి ఎక్కడ.?***

- కాపులకు రిజర్వేషన్ కల్పించాలంటూ.. కంచాలపై గరిటెలతో మోగించి రాద్ధాంతం చేసిన రిజర్వేషన్ల సాధన సమితి ఏమైంది.? టీడీపీ కల్పించిన రిజర్వేషన్లను కూడా ఎత్తేస్తే సాధన సమితి నిద్రపోతోందా? రిజర్వేషన్ల పేరుతో రెచ్చగొట్టి, రైళ్లు తగులబెట్టి కాపుల్ని సంఘవిద్రోహ శక్తులుగా జగన్ రెడ్డి చిత్రీకరించారు.
- కాపు సంక్షేమం, కాపు శంఖారావం అంటూ హడావుడి చేసి.. అధికారంలోకి వచ్చీ రాగానే రిజర్వేషన్లు రద్దు చేశారు. కార్పొరేషన్ రుణాలు రద్దు చేసి.. స్వయం ఉపాధి అవకాశాలను సైతం దెబ్బకొట్టారు. జగన్ రెడ్డి పాలనంతా వంచన.. మోసం.. ద్రోహం అనడానికి కాపు రిజర్వేషన్ల రద్దే ప్రత్యక్ష నిదర్శనం.

***కాపు/బలిజలకు వై.ఎస్.కుటుంబ ద్రోహం***

- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రాజంపేట పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్, టీడీపీ బలిజలకు కేటాయిస్తే, జగన్‌రెడ్డి వచ్చాక ఈ స్థానంలో బలిజలకు మొండి చేయి చూపి. దాన్ని పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికిచ్చారు. వై.ఎస్.కుటుంబం రాజకీయాల్లోకి రాక ముందు పులివెందుల పంచాయతీ సర్పంచ్‌గా బలిజలు ఉండేవారు. ఇప్పుడు అక్కడ అన్ని పదవులు జగన్ రెడ్డి కుటుంబానివే.
- కడప, రాజంపేట, రాయచోటి అసెంబ్లీ స్థానాల్లో గతంలో బలిజలు ఎమ్మెల్యేలుగా ఉండేవారు. అవన్నీ ఇప్పుడు జగన్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టారు. తిరుపతిలో చిరంజీవి ఎమ్మెల్యేగా పోటీ చేసే అయనపై భూమన కరుణాకర రెడ్డి దాడి చేశారు. టీటీడీ ఛైర్మన్‌గా తెలుగుదేశం బలిజలకు ఇవ్వగా జగన్ రెడ్డి సొంత వర్గానికి కట్టబెట్టారు.
- బత్యాల చెంగల్రాయుడు అన్నను వై.ఎస్.రాజారెడ్డి రైల్వే కోడూరులో హత్య చేయించాడు. తిరుపతిలో అత్యధికంగా బలిజలుండగా టీడీపీ బలిజలకే ఎమ్మెల్యే సీటు ఇచ్చింది. కానీ జగన్ రెడ్డి ఇవ్వలేదు. రాయలసీమలో బలిజల విద్యా సంస్థలపై జగన్ రెడ్డి దాడులు చేయించారు. మాజీ మంత్రి నారాయణపై అక్రమ కేసులు పెట్టించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# రెక్కల చప్పుడు!

ఆకాశం వైపు చూడు. నువ్వు ఒంటరి కాదు. సమస్త విశ్వం -నీవైపు స్నేహహస్తం చాస్తోంది. అది అందుకోవాలంటే.. గొప్ప కలను సాకారం చేసుకునే దిశగా ప్రయాణించు అన్నారు అబ్దుల్ కలాం. కలల సాకారం దిశగా ప్రయాణించే ఆడపిల్లలకు తానే ఆకాశం అవుతానంటున్నారు చంద్రబాబు. అబ్దుల్ కలాం దిశను చూపిస్తే.. దాన్నందుకునే నిర్దేశం చేస్తున్నారు చంద్రబాబు. అబ్దుల్ కలాం రెక్కలు తొడుక్కోమంటే.. ఆ రెక్కలు తానే అవుతానంటున్నారు. చదువుల తల్లుల కోసం చంద్రబాబు చూపిస్తోన్న ఔదార్యమే -'కలలకు రెక్కలు'. గొప్ప చదువులు కోరుకుంటున్న ఆడపిల్లల ఆసక్తికి ఆర్థిక ఇబ్బందుల సంకెల పడకూడదన్నది బాబు భావన. ఉన్నత చదువుల కోసం ఆరాటపడే ఆడపిల్లలకు ఆర్థిక ఊతమిస్తే -అద్భుతాలే చూడొచ్చన్నది ఆలోచన. ఆ ఆలోచనను ఆచరణలోకి తెచ్చే కార్యక్రమమే -ఈ వినూత్న పథకం అనడంలో సందేహం లేదు. అక్షరాన్ని జయిస్తే అభివృద్ధిని ఒడిసి పట్టొచ్చు. చదువుల తల్లులను ప్రోత్సహిస్తే -సంపద సృష్టికి బీజం వేయొచ్చు. దార్శనికుడైన చంద్రబాబు ఆకాంక్షకు తొలి అడుగు పడింది అక్కడే. నారా భువనేశ్వరి చేతులమీదుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన వినూత్న పథకం శ్రీకారం చుట్టుకుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులకు ఫుల్‌స్టాప్ పెడుతున్న విద్యార్థినుల్లో -కొత్త ఉత్సాహం రేకెత్తించింది. ఉన్నత విద్యకు ప్రణాళికలు వేసుకోవచ్చన్న ధైర్యం వాళ్లలో మొదలైంది. అందుకు సంకేతం -రిజిస్ట్రేషన్ల పట్ల విద్యార్థినులు చూపిస్తోన్న ఉత్సాహం, అనిర్వచనీయ ఆనందం.

కలలకు రెక్కలు -ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్ కోసమేనన్నది చంద్రబాబు మాట. ఇంటర్మీడియట్ తరువాత వృత్తి విద్యా కోర్సులపై ఆసక్తి కనబర్చే ఆడపిల్లలకు తానే రెక్కలవుతానన్నది ఆయన ఇచ్చిన హామీ. చదువుల తల్లులు ఉన్నత చదువులకు -ప్రభుత్వం దన్నవుతుంది. బ్యాంకులకు గ్యారెంటీనిస్తుంది. వడ్డీలేని రుణాలిప్పిస్తుంది. లేదూ.. నియంత్రణ పెట్టకుండా వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ఆడబిడ్డల్ని చదువుల తల్లులుగా తీర్చిదిద్దడమే -ఇక్కడ చంద్రబాబు లక్ష్యం. అందుకే -ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న అన్ని పథకాలకు.. ఇది అదనం, అతీతం. 'నాలెడ్జ్‌ని పెంపొందించే అన్ని కోర్సులకూ ఇది వర్తిస్తుంది' అని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అధికారంలోకి రాగానే పథకాన్ని అమలు చేస్తామన్న నమ్మకాన్నీ -స్వయంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలుపెట్టడం ద్వారా కలిగించారు. సమాజంలో -మహిళా ప్రాధాన్యతకు ఆదినుంచీ పెద్ద పీట వేస్తోంది తెలుగుదేశమేనని ఈ పథకంతో మరోసారి చాటిచెప్పారు. సామాజిక సంస్కరణలతో మహిళాభ్యున్నతికి కృషి చేస్తోందన్న ప్రతిష్ట తెలుగుదేశానిదే. జనాభాలో సగపాలున్న మహిళలకు సముచిత స్థానమిస్తూనే వస్తోంది. అందుకు నిదర్శనం -మహిళలకు సమాన ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు. మహిళల కోసం ప్రత్యేకంగా 22 కొత్త పథకాల అమలు. మహిళా విద్యావికాసానికి రూపుదిద్దుకున్న ప్రణాళికలు. ఉద్యోగాలు, కాలేజీ సీట్లలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు. చెప్పుకుంటూపోతే చాలా.

ఒకరిని ఓడించడం సులభం. కాని -గెలవడం చాలా కష్టం. ఐదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్ అక్కచెల్లెమ్మలను ఓడిస్తూనే ఉన్నాడు. నోటితో ప్రేమ చూపిస్తూ.. నొసటితో వెక్కిరిస్తూనే ఉన్నాడు. మహిళలు సొంత కాళ్లపై నిలబడితే ఆ కుటుంబం బాగుపడుతుందనే ఉద్దేశంతో చంద్రబాబు డ్వాక్రా స్థాపిస్తే.. వ్యవస్థనే కూకటివేళ్లతో పెకిలించాడు. పొదుపు సంఘాలు, మహిళా సాధికారతపై ఉపన్యాసాలే తప్ప.. ఉపయోగపడే కార్యక్రమాలేవీ ఐదేళ్లలో చేపట్టిన దాఖలా లేదు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక మహిళా సాధికారిక పథకాలపై ఉక్కుపాదం మోపిన జగన్ -తానే సంక్షేమ సారథిగా ప్రచారం చేసుకోవడం.. నవ్యాంధ్ర మహిళా లోకాన్ని నమ్మకంగా ఓడించడమే.

నియంత విధ్వంస పాలనతో నిర్వీర్యమైన మహిళా శక్తిని సంఘటితం చేయడానికి -బాబు ప్రకటించిన పథకాలు కొత్త చిగుళ్లే. పంచ పథకాలతో మహాశక్తి ఆవిష్కృతానికి బాబు చేస్తోన్న ప్రయత్నం -మహిళాలోకాన్ని గెలిచేది, గెలిపించేది కూడా. మహిళల కోసం ప్రకటించిన పథకాలు అమలైతే -రాష్ట్ర స్వరూపమే మారుతుందన్న ధీమా బాబులో కనిపిస్తోంది. 'పిల్లలకు ఎంత భూమి, ఎంత డబ్బు ఇచ్చామన్నది ముఖ్యం కాదు. ఎంత మంచి చదువు అందించామన్నది ముఖ్యం. టీడీపీ ఓట్లు విదేశాలకు వెళ్లిపోతున్నాయంటూ నాపై విమర్శలు రాకపోలేదు. అయినా నా దృక్పథం ఒక్కటే. పార్టీ నష్టపోయినా.. పార్టీ విధానం అందుకున్న ప్రజలు బావుండాలి. బాగుపడాలి. ఆరోగ్యకరమైన సమాజ ఆవిష్కరణలో భాగస్వాములవ్వాలి. ఎప్పటికీ ఇదే నా ఆలోచన'. బాబు సంకల్పం మహిళాలోకాన్ని గెలిచింది. రేపటి ఎన్నికల్లో -బాబు సంకల్పాన్ని మహిళాలోకమే గెలిపిస్తుంది. రేపటి కలలకు రెక్కలు మొలిచేది ఇక్కడినుంచే!

## మాటకు మాట



**నాపై పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలింది: ద్వారంపూడి**



కామన్‌మేన్: నేను గొప్పోడ్ని. కాకినాడ సత్యహరిశ్చంద్రుడిని. రాళ్లలో బియ్యం కలపడం కూడా తెలీనోడ్ని. ఇలా.. నీకు నువ్వు చెప్పుకుంటే బాగోదు బాసూ. ఆత్మస్తుతి, పరనింద ప్రమాదం.

**ద్వా: మళ్ళీ నా గురించి పిచ్చి పిచ్చి వాగుడు వాగితే ఊరుకోను.**

కా.మే: మీసం తిప్పడాలు, తొడగొట్టడాలు.. గోడవతలనుంచి చేసే బాగోదు. ప్రచారానికి పవన్ వస్తాడుగా.. ఎదురెళ్లి ఢీకొట్టు.

**ద్వా: నా మీద పోటీ చేయ్యమంటే పక్క సెగ్మెంట్‌కు వెళ్లపోయాడు. ఇప్పటికీ పవన్‌మీద పోటీకి నేను రెడీ**

కా.మే: అబ్బో.. చాలా ఉబలాటంగా ఉన్నట్టుందే. అంత దమ్ము ధైర్యం ఉన్నోడివి -పిఠాపురం నుంచి పోటీ చేయొచ్చుగా. క్షవరమో, వివరమో ఏదోకటి తేలిపోద్ది.

**ద్వా: నేనేమిటో కాకినాడ ప్రజలకు తెలుసు.**

కా.మే: బాగా...

**ద్వా: ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా చిత్తశుద్ధిగా ప్రజలకు సేవలందించాను**

కా.మే: ఛ. ఇంకోమాట చెప్పు.

# క'న్నీటి కథ..!

**తాగునీటి కోసం జనం అల్లాడుతుంటే -జగన్ ముషిముషి నవ్వులు నవ్వుతున్నాడు. వేసవి ఆరంభంలోనే -నీళ్లకోసం మైళ్లు నడుస్తోన్న పల్లెలను చూసి పెత్తందారు వికృతానందం పొందుతున్నాడు. గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన పథకాలకూ జగన్ మోకాలడ్డాడు అనడానికి -పథకాలకు పైసా విదల్చక పోడవమే నిదర్శనం.**

దాహమేస్తే -మనిషనేవాడు మంచినీళ్లు తాగుతాడు. నవ్యాంధ్రులు మాత్రం కన్నీళ్లు దిగమింగుతున్నారు. గద్దెనెక్కింది రాక్షసాంశ కనుక -జనం తాగునీటి అవసరాలు తెలీడం లేదు. 'గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థుడు జగన్' అంటూ పార్టీ జెండా మోస్తున్న స్వపక్షీయులే ఛీత్కరిస్తున్నా.. ముషిముషి నవ్వుల్తో వికృతానందాన్ని ఆస్వాదిస్తున్నాడు పాలకుడు. ఊరికో రక్షిత నీటి పథకం అంటూ ఊదరగొట్టిన జగన్ -ఐదేళ్ల పాలనలో హామీని తుంగలో తొక్కాడు తప్ప.. గుక్కెడు నీళ్లిచ్చిన పాపాన పోలేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పథకాలనూ అక్కసుతో 'నీరు'గార్చడంతో.. వేసవి మొదలుకాకముందే నవ్యాంధ్రను కన్నీటి కష్టాలు ముంచెత్తుతున్నాయి. తాగునీటికోసం పల్లెలూ పట్టణాలూ తల్లడిల్లుతున్నాయి. కలుషిత జలాలతో ప్రాణాలే పోతున్నాయి. ఐదేళ్లలో జగన్ అమలు చేసిన గొప్ప పథకం -దోచుకో.. దాచుకో!!

తాగునీటి కోసం జనం అల్లాడుతుంటే -జగన్ ముషిముషి నవ్వులు నవ్వుతున్నాడు. వేసవి ఆరంభంలోనే -నీళ్లకోసం మైళ్లు నడుస్తోన్న పల్లెలను చూసి పెత్తందారు వికృతానందం పొందుతున్నాడు. గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన పథకాలకూ జగన్ మోకాలడ్డాడు అనడానికి -పథకాలకు పైసా విదల్చక పోడవమే నిదర్శనం. పట్టణ తాగునీటి కష్టాల శాశ్వత నివారణకు తెదేపా సర్కారు అప్పట్లో ప్రణాళికలు సిద్ధం చేసింది. లక్షలోపు జనాభా ఉన్న పట్టణాల్లో రూ.400 కోట్ల అంచనా వ్యయంతో పనులు మొదలుపెట్టింది. 'ఆసియా మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల బ్యాంక్'తో 70:30 నిష్పత్తిలో నిధులు సమకూర్చుకోడానికి ఒప్పందం కుదుర్చుకుంది. అలా -రెండున్నర వేల కోట్లతో మొదలైన 'అమృత్' పథకం పనులు చకచకా 35 శాతం పూర్తయ్యాయి. ఆ సమయంలోనే ప్రభుత్వం మారింది. వాగ్దానాల వరద పారించిన జగన్ -గద్దెనెక్కాడు. ఇచ్చిన హామీల మేరకు తాగునీటి ఇక్కట్ల తొలగించాలన్న చిత్తశుద్ధిని మాత్రం -గంగపాలు చేశాడు. పైగా తెదేపా ప్రభుత్వం చేపట్టిన రెండు ప్రాజెక్టులకూ పైసా విదల్చకుండా ఎండగట్టేశాడు. ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డెక్కే పరిస్థితి దాపురించింది.

**జేఎంఎంకూ మోకాలడ్డు**

కేంద్రం నుంచి నిధులు వచ్చినప్పటికీ రాష్ట్ర వాటా సొమ్ము ఇవ్వకుండా కీలక పథకాలను నిరర్ధకం చేసిన ఘనతా జగన్ ఖాతాలోనే ఉంది. 2024 నాటికల్లా గ్రామీణ భారతంలో ఇంటింటికీ కుళాయిల ద్వారా మంచినీళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో 2019 ఆగస్టులో కేంద్రం ప్రారంభించిన పథకమే జేఎంఎం. ఈ పథకం కింద రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 64.70 లక్షల కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. అందుకయ్యే ఖర్చును కేంద్ర రాష్ట్రాలు చెరిసగం భరించాలి. ప్రకటించిన ప్రకారం కేంద్రం -జేఎంఎంకు ఎప్పటికప్పుడు నిధులిచ్చింది. రాష్ట్రం వాటాను కలిపి పనులను పరిగెత్తించాల్సిన జగన్ -బాధ్యతను గాలికొదిలేశారు. కేంద్ర జలశక్తి శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అనేక సందర్భాల్లో మండిపడినా -జగన్‌కు చీమకుట్టినట్టూ లేదు. కేంద్రం ఉదాత్తంగా ప్రారంభించిన జల జీవన్ మిషన్ అమలులో ఏపీ వెనకబడిందంటూ 2022 కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును చూస్తుంటే వచ్చే ఇరవై ఏళ్లకైనా ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చే పరిస్థితి కనపడటం లేదని కేంద్ర మంత్రి దుమ్మెత్తిపోశారు. నిరుడు జులైలో రాజ్యసభ వేదికగా గజేంద్ర సింగ్ మరోసారి వైకాపా ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని ఎండగట్టారు. 'కేంద్రం ఉదారంగా నిధులిస్తున్నా, మ్యాచింగ్ గ్రాంటు కలపలేక.. 2021 నుంచీ ఒక్క రూపాయి కూడా వినియోగించుకోలేని అసమర్థ రాష్ట్రం ఏపీయేనని బాధతో సభ దృష్టికి తెస్తున్నా' అంటూ సాక్షాత్తూ కేంద్రమంత్రే వాపోయారంటే.. జగన్ నిర్లక్ష్యాన్ని, అసమర్థతను అంచనా వేయలేం. జగన్ విధ్వంస పాలనకు ఇంతకంటే సాక్ష్యం ఏం చూపించగలుగుతాం.

తెలంగాణ, హరియాణా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలు నూటికి నూరుశాతం జేఎంఎం లక్ష్యాలు సాధించాయి. బీహార్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, తమిళనాడులాంటి రాష్ట్రాలు 80నుంచి 96శాతం పనులు పూర్తిచేసేశాయి. ఏపీ మాత్రం ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోంవంటి రాష్ట్రాలకన్నా వెనుకనే ఉంది. జగన్ చేసిన పాపంతో తాగునీరు లేక పల్లెలు గొల్లుమంటున్నాయి. గత ఎన్నికలకు ముందు 'స్వచ్ఛ తాగునీరు' హామీలతో ఊదరగొట్టిన జగన్.. ఆ తరువాత హామీలను గాలికొదిలేశారు.



కాల్వల సమీపంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించి, కాల్వలకు నీళ్లురాగానే ట్యాంకులను నింపి.. రక్షిత నీటి పథకాల ద్వారా మంచినీరు అందించేలా చూస్తానని, పల్లెల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు కట్టిస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ -గద్దె నెక్కగానే తూచ్ అనేశారు. తెదేపా హయాంలో నిర్మితమైన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాలనూ భ్రష్టుపట్టించిన ఘనత దక్కించుకున్నారు. నీటికాలుష్యంపై అప్రమత్తంగా ఉండాలని, రోజూ నీటి నమూనాలు సేకరించాలని అధికారులను సమీక్షల్లో పురమాయించడం తప్ప, క్షేత్రస్థాయిలో పనితీరును జగన్ పట్టించుకున్న పాపాన పోలేదు. మురుగు కాల్వల మధ్యలోంచి, పక్కనుంచి వెళ్లే తాగునీటి పైపులు చాలాచోట్ల పాతబడి పగిలిపోయాయి. వాటిలోకి మురికి నీళ్లు చేరి జనారోగ్యాన్ని జబ్బుల పాల్జేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపులైన్లు అధ్వానంగా తయారయ్యాయన్న రిపోర్టులు లేకపోలేదు. వాటినీ పట్టించుకున్న పాపాన పోలేదు. గత ప్రభుత్వం క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పేరిట చేపట్టిన పనులూ జగన్ జమానాలో పడకేశాయి. ఆసియా మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల బ్యాంక్ సాయంతో 7800 కిలోమీటర్ల మేరకు కొత్త పైప్‌లైన్ల ర్పాటుకు తెదేపా సర్కారు అప్పట్లో శ్రీకారం చుట్టింది. జగన్ ఏలుబడిలో అదీ సాకారం కాలేదు. పథకాలకు నిధులివ్వకపోగా, గ్రామాలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్న గుత్తేదారులకూ బిల్లులు పెండింగ్ పెట్టింది. గొంతు తడుపుకొనేందుకు నీళ్లులేక నానా అవస్థలు పడుతున్నామంటూ అనంతపురంలో ప్రజలు నిరసనకు దిగారు. వైకాపా కార్పొరేటర్లూ వారితో కలిసి తాగునీటికోసం గళమెత్తడం- జగన్ జమానాలో జనం పాట్లకు ప్రత్యక్ష నిదర్శనం.

దుర్వాసనతో కూడిన పసరు రంగు నీళ్లతో జనం రోగాల పాలవుతున్నారని, యంత్రాంగానికి చెప్పినా పట్టించుకోవడం లేదంటూ సామర్లకోట వైకాపా కౌన్సిలర్లు ఆమధ్య ఆమరణ దీక్షకు కూర్చున్నారు. నిరుడు అనంతపురం జిల్లా బేలోడులో తాగునీటి పైపులైన్లోకి చేరిన మురుగునీరు- 33మంది అరోగ్యాలను దెబ్బతీసి, ఒకరి ప్రాణాలను పొట్టనపెట్టుకుంది. కొద్దిరోజుల క్రితం గుంటూరులో నీరే విషమై నాలుగు ప్రాణాలను బలితీసుకుంది. అనేకమంది ఆసుపత్రుల పాలయ్యారు. జగన్ సర్కారు జనాన్ని ఎంతగా ఉద్ధరించిందో -తాగునీటి సమస్యను చూసి చెప్పొచ్చు.

-ప్రవవి

**కేంద్రం నుంచి నిధులు వచ్చినప్పటికీ రాష్ట్ర వాటా సొమ్ము ఇవ్వకుండా కీలక పథకాలను నిరర్ధకం చేసిన ఘనతా జగన్ ఖాతాలోనే ఉంది. 2024 నాటికల్లా గ్రామీణ భారతంలో ఇంటింటికీ కుళాయిల ద్వారా మంచినీళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో 2019 ఆగస్టులో కేంద్రం ప్రారంభించిన పథకమే జేఎంఎం. ఈ పథకం కింద రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 64.70 లక్షల కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. అందుకయ్యే ఖర్చును కేంద్ర రాష్ట్రాలు చెరిసగం భరించాలి. ప్రకటించిన ప్రకారం కేంద్రం -జేఎంఎంకు ఎప్పటికప్పుడు నిధులిచ్చింది. రాష్ట్రం వాటాను కలిపి పనులను పరిగెత్తించాల్సిన జగన్ -బాధ్యతను గాలికొదిలేశారు. 'కేంద్రం ఉదారంగా నిధులిస్తున్నా, మ్యాచింగ్ గ్రాంటు కలపలేక.. 2021 నుంచీ ఒక్క రూపాయి కూడా వినియోగించుకోలేని అసమర్థ రాష్ట్రం ఏపీయేనని బాధతో సభ దృష్టికి తెస్తున్నా' అంటూ సాక్షాత్తూ కేంద్రమంత్రే రాజ్యసభలో వాపోయారంటే.. జగన్ నిర్లక్ష్యాన్ని, అసమర్థతను అంచనా వేయొచ్చు.**

# ఏపీపీఎస్సీని భ్రష్టుపట్టించిన జగన్

**- హైకోర్టు తీర్పు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది**
**- మండిపడ్డ టీడీపీ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



**మైలవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో వ్యవస్థల విధ్వంసానికి ఏపీపీఎస్సీ కూడా బలయ్యిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాజ్యాగబద్ధ సంస్థ అయిన సర్వీస్ కమిషన్‌ను కూడా రాజకీయ లబ్ధికి, అక్రమాలకు వేదిక చేసి ముఖ్యమంత్రి జగన్ లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో ప్రభుత్వ పెద్దల వైఫల్యాలు, కుట్రలకు నిరుద్యోగ యువత బలయ్యిందన్నారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో మునుపెన్నడూ లేని వివాదాలు ఎందుకు తలెత్తాయని.. వాటికి కారణాలు ఏంటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకన అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనంకు పాల్పడ్డారు అని మండిపడ్డారు. తమ వారిని పోస్టింగుల్లో కూర్చోబెట్టుకునేందుకు గ్రూప్ 1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారని అన్నారు. ఏపీపీఎస్సీ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో అక్రమాలకు పాల్పడి సర్వీస్ కమిషన్ ప్రతిష్టను, విశ్వసనీయతను దెబ్బతీశారని అన్నారు. ఏపీపీఎస్సీని రాజకీయ పునారావాస కేంద్రంగా మార్చి.. అక్రమాలకు పాల్పడడమే కాకుండా హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పు దోవ పట్టించే ప్రయత్నం విస్మయం కలిగించిందని అన్నారు.

ఈ అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దల పాత్ర నిగ్గుతేలాలంటే సీబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ముమ్మాటికి ప్రభుత్వ పెద్దల అక్రమాల వల్లనే పరీక్షల రద్దు జరిగిందని అన్నారు. సీబీఐ విచారణ జరిపితే ఉన్నతాధికారుల పాత్రతో పాటు ప్రభు త్వ పెద్దల అక్రమాలు కూడా బట్టబయలు అవుతాయని అన్నారు. ప్రభు త్వానికి ధైర్యం ఉంటే దీనిపై వెంటనే సిబీఐ విచారణ జరిపించా లన్నా రు. అటు జాబ్ క్యాలెండర్ రాక, ఇటు ప్రైవేటు సెక్టార్ లో ఉద్యోగా లు లేక తీవ్ర నిరాశలో ఉన్న యువత.. తాజా అక్రమాలతో పూర్తిగా నిస్పృహ లోకి వెళ్లే ప్రమాదం ఉంది అన్నారు. లక్షల మంది విద్యార్థులు ఏళ్ల తరబడి పడిన కష్టాన్ని, వారి ఆశలను జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు.

# చిలకలూరిపేట సభ భద్రతా ఏర్పాట్లపై ఎస్పీజీ, ఐజీ సమీక్ష

**– సభా ప్రాంగణంలో ఏర్పాట్లను వివరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట (చైతన్యరథం):** చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద ఈ నెల 17న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే ఉమ్మడి సభ భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం సమీక్షించింది. సభాస్థలి, పార్కింగ్, వాహన రాకపోకలకు ఉన్న మార్గాలు, చుట్టుపక్కల ప్రదేశాలను ఎస్పీజీ బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు ఎంత మంది హాజరయ్యే అవకాశం ఉంది, ప్రధానితో పాటు ఇంకా ఎవరెవరు వేదికపై ఉంటారన్న సమాచారాన్ని తెలుగుదేశం-జనసేన-బీజేపీ నేతల నుంచి సేకరించారు. ప్రధాని పర్యటన భద్రతకు రాష్ట్ర పోలీసులు చేస్తున్న సన్నాహకాలను కూడా ఎస్పీజీ అడిగి తెలుసుకుంది. రాష్ట్ర పోలీసుల తరుపున గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, పలు జిల్లాల ఎస్పీలు వీరికి సహకరించనున్నారు. ఎస్పీజీ అధికారులతో కలిసి వారు కూడా సభాస్థలిని పరిశీలించారు. సభా ఏర్పాట్లు ఎప్పుడు పూర్తి అవుతాయి,ఎప్పటి కల్లా ప్రధానమంత్రి కూర్చునే వేదికను ఎస్పీజీ అప్పగిస్తారని మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజా, పెందుర్తి వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న



ఏర్పాట్లను వారికి టీడీపీ నేతలు వివరించారు. బ్లూబుక్‌గా పిలిచే భద్రత నిబంధనల మేరకు ఏర్పాట్లు ఎలా ఉండాలో కూడా తెలుగుదేశం నేతలకు, పోలీసులకు ఎస్పీజీ బృందం పలు రకాల సూచనలు చేసింది.

# రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమపాలన చంద్రబాబుతోనే సాధ్యం!

**- యువత రాజకీయాల్లోకి రావాలి**
**- నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువత టీడీపీలో చేరిక**
**- పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరు (చైతన్యరథం):** ప్రజాసంక్షేమ సుపరిపాలన రావాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఎంతైనా అవసరం ఉందనే నమ్మి పలువురు టీడీపీని బలపరుస్తూ పార్టీలో చేరేందుకు ముందుకొస్తుండడం శుభపరిణామమని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగరంలోని గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమక్షంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువత టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన యువతకు నారాయణ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో ప్రతి నాయకుడికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం గతంలో పరిపాలన సాగించిందన్నారు. అయితే మాయమాటలు చెప్పి అధికారం



చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి... రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని మండిపడ్డారు. అంతా గమనించిన ప్రజలు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని బలపరుస్తూ... చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ఆకాంక్షిస్తూ... పార్టీలో చేరుతుండడం సంతోషంగా ఉందని చెప్పారు. ఉరుకుల పరుగుల జీవితంలో నేటి యువత రాజకీయాలపై కూడా కాస్తంతా అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రజా సంక్షేమ పాలనను ఎన్నుకునేందుకు ఓటే వజ్రాయుధమని సూచించారు. అదేవిధంగా పార్టీలో చేరిన యువత, టీడీపీ శ్రేణులు ఎల్లవేళలా ప్రజల్లో ఉంటూ టీడీపీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు. టీడీపీ శ్రేణులకు తామెప్పుడు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

# పేదల బతుకులకు భరోసా టీడీపీ మాత్రమే

**- జగన్ రెడ్డి పాలనలో పేదల జీవితాలు ఛిద్రమైపోయాయి**
**- వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 60 వైసీపీ కుటుంబాలు**

**పామర్రు (చైతన్యరథం):** పేదల కడుపు నిండాలన్నా, వారి జీవితాల్లో వెలుగులు రావాలన్నా తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యమని పామర్రు తెలుగుదేశం అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలయ్యారు. జగన్‌రెడ్డి మాత్రం లక్షల కోట్లు వెనకేసుకుంటూ ప్రపంచ కుబేరుడిగా మారిపోతున్నాడు. ఇలాంటి దుర్మార్గపాలన ఎక్కడా చూడలేదంటూ పేర్కొన్నారు. ఈ మేరకు పల్లెబాటలో భాగంగా మొవ్వ మండలం కారకంపాడు 60 వైసీపీ కుటుంబాలు కుమార్ రాజా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికలకు ముందు నెత్తిన చెయ్యి పెట్టి, నుదుటిన ముద్దులు పెట్టిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక వీర బాదుడు బాదుతున్నాడని పార్టీలో చేరిన కార్యకర్తలు మండిపడ్డారు. మద్య నిషేధం మాటున కల్తీ



మద్యాన్ని పేదల నెత్తిన రుద్దారు. ఉద్యోగాల భర్తీ లేదు. నిత్యావసర వస్తువుల ధరల బాదుడుకు ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రాజన్న కొడుకు, ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ప్రజల జీవితాలను నాశనం చేశాడంటూ చేరిన నాయకులు జగన్ రెడ్డిపై మండిపడ్డారు.

# అధినేత నిర్ణయమే మాకు శిరోధార్యం

**- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర**

**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టికెట్‌ను సామజిక కారణాలతో ఒక బిసి మహిళకు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని, అధినేత నిర్ణయమే మాకు శిరోధార్యం అని కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గంలోని బీసీ సామజికవర్గం నుండి టికెట్ ఆశించిన బీసీ నేతలయిన తాళ్ల వెంకటేష్ యాదవ్, నిమ్మల శేషయ్యల నివాసాలకు కోవెలమూడి రవీంద్ర స్వయంగా వెళ్లి, వారికి టికెట్



రాకపోవటానికి గల కారణాలు వివరించారు. అధినేత నిర్ణయానికి అందరం కట్టుబడి పార్టీ ప్రకటించిన అభ్యర్థి గళ్ళ మాధవి గెలుపునకు కృషి చేసి, అధినేతకు బహుమతిగా అందిస్తామన్నారు. కోవెలమూడి రవీంద్ర సూచనలతో ఇరువురు బీసీ నేతలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి కోవెలమూడి రవీంద్ర సూచనలకు అనుగుణంగా పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

# 11 వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- టీడీపీ, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం**
**- మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్**

**నంద్యాల (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో నంద్యాలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. 10 వసంతాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ సభను నంద్యాలలో స్థానిక పద్మావతి నగర్‌లో నిర్వహించారు.



జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల జనసేన పార్టీ సమన్వయ కర్త యాదవల్లి విశ్వనాథ్ జనసేన నాయకులు పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి , టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎస్‌ఎండి ఫయాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జనసేన ఆవిర్భావ దినోత్సవం మరియు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జనసేన నాయకులకు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఇప్పటికే రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎస్‌ఎండి ఫరూక్ విజయానికి ప్రతి ఒక్కరు నంద్యాలలో పని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన , టిడిపి నాయకులు నందిగల్ల సందీప్, బింగుమల్ల సాయి జయంత్, పబ్బతి రవి, అమర్నాథ్, నగేష్, సురేష్ చౌదరి, శాశవలి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో గెలిచి అధినాయకులకు కానుకగా ఇవ్వడమే మా లక్ష్యం : బండారు బ్రదర్స్

**కొత్తపేట (చైతన్యరథం):** వచ్చే ఎన్నికలలో కొత్తపేట సీటును గెలిపించుకుని తెలుగుదేశం,జనసేన పార్టీల అధినేతలు నారా చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్‌లకు కానుకగా ఇస్తామని నియోజకవర్గ టీడీపీ ,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు అన్నారు. రావులపాలెం టీడిపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తల ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ బైబిల్‌లో మాట ఎప్పుడూ చెప్తుంటారు. తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడతాడు అని. పవన్ కళ్యాణ్ కూడా దానినే పాటిస్తూ ఎంత ఒత్తిడి ఉన్నా రాష్ట్రం ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఆయన ఎంత తగ్గించుకుంటున్నారో అంత హెచ్చింపబడుతున్నారని సత్యానందరావు అన్నారు.

ధన బలం,రౌడీయిజం ఉన్న సైకో జగన్ నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే కృష్ణార్జునులు కలవాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలసి పోరాడదాం అని నిర్ణయించుకున్న నాటి నుండే మనకి మంచి రోజులు రాబోతున్నాయన్న ఆనందం ప్రజల కళ్ళల్లో చూసామన్నారు. రాష్ట్రం కోసం మా అధినేతలే కాదు నియోజకవర్గ ప్రజల కోసం మేము సైతం కలసి పనిచేస్తాం అని ముందుకు వచ్చిన నియోజకవర్గ జనసేనాని సోదరుడు శ్రీనివాస్ కు,జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. నేటి వరకూ నేను చెప్పిందే వేదంలా పాటిస్తూ నాకు ఏనాడు ఎదురుచెప్పకుండా నన్ను తమ భుజస్కంధాలపై మోస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు. మీరు చేసే ఈ యుద్ధంలో మేము సైతం అంటూ ముందుకొచ్చిన మన జనసేన పార్టీ శ్రేణుల గౌరవం ఏ మాత్రం తగ్గకుండా, గ్రామాల్లో సైతం వారికి ప్రాధాన్యతను ఇస్తూ అందరూ కలసి మెలసి పని చేయాలని కోరుతున్నానని సత్యానందరావు తెలియజేశారు.

మన లక్ష్యం ఒక్కటే రాష్ట్రంలో ఉన్న అవినీతి,అరాచక జగన్ పాలనకు,




కొత్తపేటలో సాగుతున్న జగ్గిరెడ్డి అవినీతి,అరాచక,భూకబ్జాల,అక్రమ ఇసుక త్రవ్వకాల,అక్రమ మట్టి త్రవ్వకాల పాలనకు చరమగీతం పాడటమే.. నన్ను మీరంతా పెద్దాయన అంటూ ఎంత గౌరవంగా చూసుకున్నారో నా తమ్ముడు శ్రీనివాస్ ని కూడా అంతే గౌరవంగా చూసుకోవాలని మనవి చేస్తున్నాను. మీరంతా కలసి పోరాడి, కష్టపడి పనిచేసి కొత్తపేటలో విజయపు ఢంకా మోగించి చంద్రబాబునాయుడుకి,పవన్ కళ్యాణ్‌కి కానుకగా ఇవ్వాలని కోరుతున్నాను. ఇక నుండి తెలుగుదేశం,జనసేన పార్టీ శ్రేణులు అంతా నాకు ఒకే కుటుంబ సభ్యులు నేను ఈ స్థాయికి ఎదగడానికి నా వెనుక ఉన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒక కన్ను అయితే ఇక నుండి నన్ను మరో మెట్టు ఎక్కించడానికి వచ్చిన జనసేన కుటుంబసభ్యులు మరో కన్ను కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా సోదరుడు సత్యానందరావు గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ప్రతీ కుటుంబంలో మామూలుగా చిన్న చిన్న గొడవలు, పట్టింపులు ఉంటాయి. అలాగే మన ఇరు పార్టీల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉన్నా అవన్నీ పక్కన పెట్టి మనమంతా కలసి కృషి చెయ్యాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన ముఖ్య నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించబోతున్న చిలకలూరిపేట సభ

**- విజయవంతం చేయాలని శ్రేణులకు టీడీపీ నేతల పిలుపు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఈనెల 17వ తేదీన చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి వేదికగా జరిగే తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి సభను జయప్రదం చేయాల్సిన చారిత్రాత్మక అవసరం ప్రతి టి.డి.పి కార్యకర్తపై ఉన్నదని పెనమలూరు నియోజకవర్గం, పెనమలూరు మండల రాష్ట్ర టీడిపి పరిశీలకులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. గురువారం ఉదయం పోరంకిలోని పెనమలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 4 మండలాలు మరియు తాడిగడప,ఉయ్యూరు మున్సిపాలిటీలకు సంబంధించి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోడె ప్రసాద్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ పరిశీలకులుగా పాల్గొన్న టీడీపీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్మోహన రెడ్డి అరాచక పరిపాలనను అంతమొందింపజేసి ఆంధ్ర రాష్ట్ర ఐదు కోట్ల ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో ఏకతాటిపైకి వచ్చిన తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమి రాష్ట్ర రాజకీయాలలో సరికొత్త అధ్యాయన్ని లిఖించబోతుందని ఈనెల 17వ తేదీన చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా నిర్వహించబోయే భారీ బహిరంగ సభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు దశ,దిశా నిర్దేశించ పోబోతున్నదని ఈ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై రాబోయే శాసనసభ ఎన్నికలకు సంబంధించి గుంటూరు గడ్డపై ఉమ్మడి శంఖారావం పూరించనున్నారని ఈ సమావేశానికి పెనమలూరు నియోజకవర్గం నుంచి అత్యధికముగా తెలుగుదేశం పార్టీ, జనసేన,బిజెపి కార్యకర్తలు,నాయకులు హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# గ్రూప్ 1 పోస్టుల భర్తీపై హైకోర్టు తీర్పు జగన్‌కు చెంపపెట్టు

- ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్
- గుంటూరులో నిరుద్యోగులతో కలిసి వినూత్న నిరసన

**గుంటూరు (చైతన్యరథం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏపీపీఎస్సీని రాజకీయ పునారావాస కేంద్రంగా మార్చేసిందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. గ్రూప్ -1 పోస్టుల భర్తీ విషయంలో అక్రమాలకు పాల్పడటమే కాకుండా హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని గురువారం గుంటూరులో తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు జిల్లా కలెక్టర్ క్యార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వ చర్యలను ఎండగడుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరుద్యోగులతో కలిసి తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు గ్రూప్ - 1 ఉద్యోగాల నమూనా స్టీల్ కవర్‌లో ఉంచి అమ్ముకుంటున్నట్లుగా వినూత్నరీతిలో ఆందోళన చేపట్టారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ గ్రూప్ -1 అభ్యర్థిగా డబ్బుతో వచ్చి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను కొనుగోలు చేస్తున్నట్లు చేసిన స్కిట్ అక్కడి వారిని ఆకట్టుకుంది. అనంతరం తెలుగుయువత అధ్యక్షుడు సాయికృష్ణ మాట్లాడుతూ... 2018 గ్రూప్-1 మెయిన్స్ నోటిఫికేషన్‌కు సంబంధించి 2019లో జరిపిన ప్రిలిమ్స్ 2020లో జరిపిన మెయిన్స్ పరీక్షల డిజిటల్ మూల్యంకనంలో ఓఎమ్ఆర్ షీట్లు మార్చిన వైసీపీ ప్రభుత్వం 169 పోస్టులను అమ్ముకుందని అన్నారు. అక్రమ మార్గంలో భర్తీ అయిన పోస్టులను హైకోర్టు రద్దు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం అక్రమ మార్గంలో గ్రూప్ -1 ఉద్యోగాలను సంతలో పశువులు మాదిరి అమ్మినట్లు అమ్ముకుంటుందని, అధికారులకు ఈకుట్రలో భాగస్వామ్యం ఉందన్నారు. ఒక్కో పోస్టును రూ. 1.5 కోట్ల నుంచి రూ. 2.5 కోట్ల వరకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఏపీపీఎస్సీ చైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థ కార్యదర్శిగా పనిచేసిన మరో ఐపీఎస్ సీతారామాంజనేయులు, సాలంబాబు, పరిగి సుధీర్, సోని



వుడ్, నిమ్మకాయల సుధాకర్‌రెడ్డిలపై క్రిమల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని సాయికృష్ణ డిమాండ్ చేశారు.

జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ మాట్లాడుతూ... ఏపీపీఎస్సీలో 150 కోట్ల కుంభకోణం జరిగిందని, సంతలో పశువుల్ని అమ్మినట్టు జగన్‌రెడ్డి ఏపీపీఎస్సీఉద్యోగాలను అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపించారు. గ్రూప్-1 మెయిన్స్‌లో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అక్రమాలను హైకోర్టు బహిర్గతం చేసిందన్నారు. ముమ్మాటికి ప్రభుత్వ పెద్దల అక్రమాల వల్లనే పరీక్షల రద్దు జరిగిందని, సీబీఐ విచారణ జరిపితే ఉన్నతాధికారుల పాత్రతో పాటు, సూత్రధారులైన ప్రభుత్వ పెద్దల అక్రమాలు కూడా వెలుగు చూస్తాయన్నారు.

రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ... ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా నిజాయితీగా చదువుకొని ఉద్యోగాలు పొందాలనుకున్న పేద, బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులకు, నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని అన్నారు. ఓఎంఆర్ షీట్లు మార్చిన ఈ అవినీతికి పాల్పడిన అధికారులపై సీబీఐ విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పుని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం !

**- నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు తూర్పు నియోకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించడం సంతోషంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా నియోజకవర్గంలో గెలిచి అధినేతకు బహుమతిగా అందిస్తామని టీడీపీ నేత మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. గురువారం విడుదల చేసిన రెండోవ జాబితాలో తన పేరును ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ నసీర్ తన అనుచరులతో కలిసి నగరంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ... చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకానికి నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్య పట్ల అవగాహన ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నసీర్ నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు.

# బటన్ నొక్కుడు ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం : వేగుళ్ళ

**- అంగర లో 2వ రోజు బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ"**

**మండపేట (చైతన్యరథం):** అధికారంలోకి రాకముందు ప్రజలతోనే మా ప్రయాణం అని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను గాలికివదిలేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బటన్ నొక్కుడు ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుదామని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామంలో 2వ రోజు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో సోమవారం టిడిపి శ్రేణులతో కలసి క్లస్టర్ 9లో యూనిట్ 36లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. ప్రజలతో మమేకమవుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అంటే తాడేపల్లి ప్యాలస్ లో కూర్చొని బటన్ నొక్కడం కాదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క దానిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అందించలేకపోయిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన



పార్టీని గెలిపించుకోవడం ద్వారా ప్రతిఒక్కరికీ న్యాయం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రత్నాలచెరువులో మూడవ రోజు

# సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

- రాష్ట్రంలో అరాచక పరిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది
- ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**మంగళగిరి (చైతన్యరథం):** రాష్ట్రంలో అరాచక పరిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని రత్నాలచెరువులో మూడవ రోజు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్, కలలకు రెక్కలు పథకాలను వివరించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. చేనేత కుటుంబానికి చెందిన కందికుంట యశోదా దేవికి కదిరి టీడీపీ టికెట్ కేటాయించడం పట్ల చేనేతలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు మహిళలు వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను అనురాధ వద్ద వెలిబుచ్చుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములకు రెండు ఇళ్లు ఉన్నాయని మహిళలకు చేయూత, రెండు కరెంటు మీటర్లు ఉన్నాయని ఫించన్లు తొలగించారని మహిళలు అనురాధ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రత్నాలచెరువులోని వాలంటీర్లు సంక్షేమ పథకాలకు ఒక్కోక్కరి వద్ద రూ. 200 నుంచి 3,000 వరకు వసూలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళిన వచ్చే ఎన్నికలలో నారా లోకేష్ కే ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. కరకట్ట కమల హాసన్ నట్టించడం తప్ప నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధి చేయలేదని



ఆరోపించారు. మహిళల సాధికారిత కోసం ఏర్పాటు చేసిన పొదుపు సంఘాల డబ్బులు కూడా సొంత పార్టీ ప్రయోజనాల కోసం జగన్ వినియోగించారన్నారు. పేద కుటుంబాలు పండుగ చేసుకునేందుకు గత ప్రభుత్వంలో కానుకలిచ్చేదని వాటిని కూడా రద్దు చేసిందన్నారు. కూరగాయలు, నూనె, ఉప్పు, పప్పు, గ్యాస్, కరంటు, ఆర్‌టీసీ బస్సు చార్జీలు ఒకటేమిటి అన్ని ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నాని విమర్శించారు. కంటి తుడుపు పథకాలను అమలుజేస్తూ ప్రజలను మోసం చేస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో ఉన్న పేదల ఇళ్ల పట్టాలను క్రమబద్ధీకరణ చేయడం పాటు 20 వేల ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## హక్కుల గళానికి సంకెళ్లు

- ఏపీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిన తెలుగు యువత
- నాగశ్రావణ్ కిలారును అరెస్టు చేసిన పోలీసులు
- అరెస్ట్‌పై భగ్గుమన్న విద్యార్థులు



**విజయవాడ (చైతన్యరథం) :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించడంలో రాష్ట్రప్రభుత్వం దారుణంగా విఫలమైంది. ఈ నేపథ్యంలో ఏపీపీఎస్సీ చైర్మన్ స్పందించి, ఉద్యోగ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రావణ్ కిలారు ఇదివరకే డిమాండ్ చేశారు. అయితే ఏపీపీఎస్సీ నుంచి స్పందన లేకపోవడంపై మండిపడిన ఆయన.. పబ్లిక్ సర్వీస్ కమి షన్ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ మేరకు యువత, విద్యార్థులతో కలిసి ఏపీపీఎస్సీ కార్యాలయానికి చేరుకొంటున్న సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. దౌర్జన్య పూరి తంగా ఆటోలో ఎక్కించి, 4వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**అరెస్టు లతో అడ్డుకోలేరు..**

అరెస్టు సమయంలో పోలీసులు దౌర్జన్యంగా దాడి చేశారు చేయడంపై విద్యార్థులు, యువత మండిపడ్డారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేయడం తగదన్నారు. ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయలేని ప్రభుత్వం.. అరెస్టు లతో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. వెంటనే బేషరతుగా నాగశ్రావణ్ ను విడుదల చేయాలని, అలాగే వెంటనే ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా యువత ఏకమై, నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ లేదా మేయర్ గా అవకాశం కల్పిస్తాం

- మన్నవ మోహనకృష్ణకు చంద్రబాబు హామీ



**గుంటూరు (చైతన్యరథం):** పార్టీ కష్టకాలంలో అండగా నిలవడంతో పాటు అనేక సేవలు అందించిన తనకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ తెలిపారు. సామాజిక సమీకరణాల నేపథ్యంలో బీసీ వ్యక్తికి సీటు కేటాయించడం జరిగిందని, టీడీపీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ లేదా గుంటూరు నగర మేయర్‌గా అవకాశం కల్పిస్తామని అధినేత భరోసా కల్పించారని అన్నారు. గురువారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన మన్నవ మోహనకృష్ణ నియోజకవర్గ పరిస్థితులపై అధినేతకు నివేదిక అందజేశారు.

అనంతరం మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి నేను చేసిన సేవలను చంద్రబాబు గుర్తించి అభినందించటం చాలా సంతోషంగా ఉందని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటు ఎవరికిచ్చినా మంచి మెజారిటీతో గెలిపిస్తానని అన్నారు.

# కొడాలి నాని చెప్పేవన్నీ సొల్లు కబుర్లే

- ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదు
- మండిపడ్డ టీడీపీ నేత వెనిగండ్ల రాము

**గుడివాడ (చైతన్యరథం):** నియోజకవర్గంలో కొడాలి నాని పని అయిపోయిందని, గుడివాడలో 20 ఏళ్ల నుంచి పదవీలో ఉండి కూడా నియోజకవర్గానికి చేసేదేమీ లేదని టీడీపీ నేత వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. గురువారం గుడివాడ 27వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం జనసేన అవిర్భావ దినోత్సవంలో పాల్గొని కేక్ కట్ చేశారు. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలతో రాజకీయం చేయడం నాకు తెలియదన్నారు. ఒక్క దుర్మార్గుడి నిర్లక్ష్యానికి గుడివాడలో వేలాదిమంది మూల్యం చెల్లించుకుంటున్నారని, కుల రాజకీయాలు, మత రాజకీయాలు, అయిపోవడంతో, ఇప్పుడు కొత్తగా కొడాలి నాని విగ్రహ రాజకీయాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. నాని చెప్పే సన్నాసి సొల్లు కబుర్లు వినే రోజులు పోయాయని, ప్రజలకు భయపడి రాత్రి వేళల్లో జగనన్నకాలనీ ప్రారంభోత్సవాలు చేసే స్థితికి కొడాలి నాని దిగజారాడని అన్నారు. ఎమ్మెల్యేగా ఏనాడు కొడాలని నాని నియోజకవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోలేదని, కేవలం ప్రతిపక్షాలను తిట్టడం కోసమే నానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని అన్నారు. నానా లాంటి చీదపురుగుల్ని సమాజం నుంచి వెలివేయాలని అన్నారు.

**రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...** గుడివాడలో ప్రజలకు త్రాగునీరు, రోడ్లు లేక అల్లాడుతుంటే వాటిపై ఏనాడు నాని



స్పందించలేదన్నారు. జాతీయ నాయకుడల్లే ఏదేదో మాట్లాడు తారని.. పనికిమాలిన ఎమ్మెల్యే కొడాలి నాని అని అన్నారు. రేపొద్దున ప్రజలు ఉఫ్ అని ఉదితే కొడాలి నాని ఎగిరిపోబోతు న్నారన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులపై శ్రద్ధ చూపిస్తున్నట్లు.. ఆయనను అనరాని మాటలు అంటున్నారన్నారు. ప్రతి మాటకు సమాధానం చెప్పక తప్పదని తెలిపారు. కొడాలి నాని బ్రతుకే అబద్ధాలు, మోసాలతో నిండిందన్నారు. ఇలాంటి సన్నాసులకు కరెక్ట్ పార్టీ వైసీపీనే అని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీ మొత్తం భూస్థాపితం కాబోతుందని వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ... జనసేన 11వ ఆవిర్భావ దినోత్స వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో కొడాలి నాని చేసిందేమి లేదని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రాముని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో డివైడర్ నిర్మాణంలో అవకతవకలు

- అధికార పార్టీ నేతలు చేసే ప్రతి పని వైఫల్యమే..
- నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య

**నందిగామ (చైతన్యరథం) :** నందిగామ పట్టణం పాత బైపాస్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి భారత టాకీస్ వరకు డివైడర్ నిర్మాణంలో జరిగిన అవకతవకలను, నాణ్యత లోపాలను పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నేతల బృందంతో కలిసి భాజాప తెదేపా జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. నందిగామ పాత బైపాస్, చిన్న మసీదు రోడ్డు, భారత టాకీస్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం... అవసరమైన చోట డివైడర్‌కి కటింగ్ పెట్టారు... జన సంచారం, వాహనాల సంచారం ఎక్కువగా ఉండి తప్పనిసరిగా రోడ్డు క్రాస్ చేయాల్సిన అవసరమున్న చోట అడ్డంగా డివైడర్ కట్టారు. సాధారణంగా ఎక్కడైనా డివైడర్లు ప్రజల సౌకర్యార్థమో, వాహనాలకు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు నిర్మిస్తారు కానీ ఇక్కడ మాత్రం ప్రజాభిప్రాయాలకు విరుద్ధంగా ప్రచార ఆర్భాటాలే ప్రధాన లక్ష్యంగా డివైడర్ నిర్మించి ప్రజలకు అంతులేని అసౌకర్యాన్ని మిగిల్చారు. మొండితోక సోదరుల తీరుతో నందిగామ ప్రజలు పడుతున్న ఇక్కట్లు వర్ణనాతీతం.. ప్రజా సమస్యలపై మేము ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకున్నమంటారు.. అప్పటికప్పుడే అఖిలపక్షాలు పెడతారు. ఏదైనా ఒక కార్యక్రమం తలపెట్టేముందుగా అధికార పార్టీ నేతలకు అఖిలపక్షాలు, నిపుణుల అభిప్రాయాలు గుర్తుకురావు? అంతా అయిపోయిన తర్వాత అఖిలపక్షాలు గుర్తుకొస్తాయి..వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నేతల మీద బురద జల్లుతారు. సర్కిల్స్ వద్ద డివైడర్ ను కట్ చేయాలి.. అధికార పార్టీ నేతలు చేసే అవగాహనరాహిత్య పనులకు వాహనదారులు, ప్రయాణికులు పాదాచరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు దిగి రావాలి బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి..

**భారత్ టాకీస్ రోడ్డు, చిన్న మసీదు రోడ్డు, ఓల్డ్ బైపాస్ రోడ్డు** ప్రధానంగా ఈ మూడు రోడ్లు రామన్నపేట రోడ్డును క్రాస్ చేసే వద్ద తప్పనిసరిగా డివైడర్ ను అడ్డు తొలగించవలసిందిగా మరియు డివైడర్ నిర్మాణంలో నాణ్యత లోపాలపై క్వాలిటీ కంట్రోల్ అధికారులచే న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని ఆమె అన్నారు.



# ఏపీపీఎస్సీ- గ్రూప్ 1 అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- ఏపీపీఎస్సీని రాజకీయ పునారావాస కేంద్రంగా మార్చేసిన జగన్
- తిరుపతిలో నిరుద్యోగులతో కలిసి తెలుగుయువత ఆందోళన
- జగన్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి





**తిరుపతి (చైతన్యరథం):** ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురైయాయని, ఇప్పుడు ఆ జాబితాలోకి ఏపీపీఎస్సీ కూడా చేరింది. గ్రూప్ -1 పోస్టులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బహిరంగంగా వేలం పాట ద్వారా అమ్ముకున్నారని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు అగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యంగబద్ధ సంస్థ అయిన సర్వీస్ కమిషన్ ను కూడా రాజకీయ లబ్ధికి, అక్రమాలకు వేదిక చేసిన జగన్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐతో విచారణ చేయించాలని గురువారం తిరుపతిలో రవినాయుడు ఆధ్వర్యంలో... టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత, నిరుద్యోగులు, విద్యార్థులతో కలిసి స్థానిక భవాని నగర్ సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో నగరంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మాట్లాడుతూ... ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడిన సీఎం జగన్మోహన్‌రెడ్డి... రాష్ట్రంలోని 2 లక్షల మంది విద్యార్థుల నోట్లో మట్టిగొట్టారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చింది మొదలు దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు పనిచేస్తున్నారని అన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ఇలా అన్నింటిని వైసీపీ నేతలు దోచుకున్నారని, నిరుద్యోగులను సైతం వదలకుండా ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. ఏపీపీఎస్సీ కమిషన్ కాస్త వైసీపీ కలెక్షన్ కమిషన్ గా మారిపోయిందని, ఏపీపీఎస్సీ చైర్మన్ గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థ కార్యదర్శిగా పనిచేసిన మరో ఐపీఎస్ సీతారామాంజనేయులును తక్షణమే సస్పెండ్ చేయాలని, ఇద్దరిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలన్నారు. ముమ్మాటికీ ప్రభుత్వ పెద్దల అక్రమాల వల్లనే పరీక్షల రద్దు జరిగిందన్నారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకన అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏపీపీఎస్సీ చరిత్రలో ఎన్నడూలేని స్థాయిలో అక్రమాలకు పాల్పడి సర్వీస్ కమిషన్ ప్రతిష్టను, విశ్వసనీయతను దెబ్బతీశారని అన్నారు. ఒక్కొక్క పోస్టును రూ. 1.50 కోట్ల నుంచి రూ. 2.50 కోట్ల వరకు అమ్ముకొని అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చి అర్హులకు అన్యాయం చేశారని రవినాయుడు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీని రాజకీయ పునారావాస కేంద్రంగా మార్చేసిందన్నారు. ఇప్పటికే గత ఐదేళ్లుగా నిరుద్యోగులకు జాబ్ లెస్ క్యాలెండర్లు విడుదల చేసి మోసం చేసిన జగన్... ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడి నిరుద్యోగులను నిండా ముంచేశారని అన్నారు. ఈ విషయంలో సీబీఐ విచారణ జరిపించి దోషుల్ని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు హేమంత్ రాయల్, రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి తోటవాసు, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, పత్తిపాటి వివేక్, శ్రీనివాస్ యాదవ్, రఫీ ,శ్రీరామ్ బాబి, కోబాక లక్ష్మణ్, గోపి ,దిలీప్ రాయల్, లోకేష్ రాయల్, సాయి, శివ, నాగరాజు, వెంకట్ రెడ్డి, గుణ మరియు యువత విద్యార్థులు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలు వైసీపీ చేసిన మోసాన్ని గుర్తించారు



- అందుకే తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు
- కనగానపల్లి మండలానికి చెందిన గిరిజనులు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

రాప్తాడు (చైతన్యరథం): ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ ఎస్టీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని.. అందుకే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ వెంట వారు నడిచే పరిస్థితి లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చాలామంది ఎస్సీ ఎస్టీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తాజాగా కనగానపల్లి మండలం మద్దెలచెరువు తండాకు చెందిన పలువురు గిరిజనులు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు. అనంతపురంలోని తన నివాసంలో వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఐదేళ్ల పాలనలో తమకు ఎలాంటి మేలు జరగలేదని అందుకే తమ తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారి వివరించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో చాలామంది ఎస్సీ, ఎస్టీలు వైసీపీకి ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. కానీ నమ్మి ఓట్లు వేస్తే వారిని మోసం చేశారని వారికి వచ్చే పథకాలను కూడా రద్దు చేశారని విమర్శించారు. ముఖ్యంగా సబ్ ప్లాన్ నిధులను కూడా పక్కదారి పట్టించాలని ఆరోపించారు. అందుకే వారంతా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని సునీత అన్నారు. పార్టీలోకి చేరిన వారిలో మాజీ వార్డు మెంబర్ కుమార్ నాయక్, ఎర్రిస్వామి నాయక్, రామా నాయక్, లక్ష్మా నాయక్, చంద్రా నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## భూహక్కు పత్రాల్లో పొరపాట్లు సరిచేయాలి

- రెవెన్యూ అధికారులకు టీడీపీ నేతల వినతి



**పూతలపట్టు (చైతన్యరథం) :** నియోజకవర్గంలోని జగనన్న భూహక్కు పత్రాలతో దొర్లిన తప్పులు సరిదిద్దాలి అని రెవెన్యూ అధికారులకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టీడీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఐదు మండలాల్లోని పూతలపట్టు, ఐరాల, బంగారుపాళ్యం, యాదమరి, తవణంపల్లి మండలంలో భూహక్కు పత్రాలలో దొర్లిన తప్పులు తక్షణం సరిదిద్దాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. రైతుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడటం సరికాదని, అధికారులు చేసిన పొరపాట్లును వెంటనే చక్కదిద్దాలన్నారు. రైతులు నెలలు తరబడి కార్యాలయాలు చుట్టూ తిరుగుతుంటే వీఆర్వోలు, సర్వేయర్లు రైతుల్ని డబ్బులు కోసం వేధిస్తున్నారు. అధికారులు చేసిన పొరపాట్లకి రైతుల నుండి డబ్బులు అడగటం, రైతులని కార్యాలయం చుట్టూ తిప్పించు కోవటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. భూహక్కు పత్రాల వలన లబ్ధి పొందింది వీఆర్వోలు, సర్వేయర్లు మండల రెవెన్యూ అధికారులు తప్ప... రైతులు కాదన్నారు. రైతులకు తెలియకుండానే సర్వేలు చేసి రైతుల్ని సమస్యల్లో నెట్టేశారని, ఉన్న సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తవణంపల్లిలో ఎమ్మార్వోని తక్షణమే రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు గ్రామాల్లో పర్యటించి రీసర్వే చేసి రైతు పట్టాధార్ పాస్ బుక్ లలో దొర్లిన తప్పులను సరిచేయాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## గిరిజనుల వస్త్రధారణతో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన గౌరు చరితారెడ్డి

**పాణ్యం (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ పాణ్యం మాజీ ఎమ్మెల్యే,టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ప్రజలను కోరారు. ఓర్వకల్లు మండలం కొమ్ము చెరువు



గుడుంబాయి తాండ లో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు "సూపర్ సిక్స్ శంఖారావం" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి పథకాల గురించి వివరిస్తూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం వచ్చిందని ఆమె అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆమె పర్యటిస్తూ సాంప్రదాయ దుస్తుల అలంకరణలో ఆమె కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుండి 70 కుటుంబాలు గౌరు చరిత రెడ్డి, మల్లెల రాజశేఖర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు, వీరందరినీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీ లో చేరినవారు లక్ష్మణ్ నాయక్, సుంకన్న నాయక్, సక్రె నాయక్, మాత్ర నాయక్, పుల్లన్న నాయక్, హెూనే నాయక్, శ్రీను నాయక్, రాజు నాయక్ 70 కుటుంబాలు చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,మండల నాయకులు పాలకొలను సుధాకర్ రెడ్డి,గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి,గుడుంబాయి తాండ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1 పరీక్షా పేపర్లు లీక్ చేసి అభ్యర్థుల జీవితాలతో చెలగాటం : జయచంద్రారెడ్డి

- వైసీపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కళ్ళకు గంతలుతో నిరసన చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు



**తంబళ్ళపల్లి (చైతన్యరథం):** గ్రూప్ వన్ పరీక్ష పేపర్లు లీక్ చేసి అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ కళ్ళకు గంతలుతో తంబళ్ళపల్లి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, నాయకులు నిరసన తెలియచేశారు. ములకల చెరువు మండల కేంద్రము నందు తంబళ్లపల్లి నియోజకవర్గంలో దాసరిపల్లి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ.. అహర్నిశలు కష్టపడి చదివి ఉద్యోగార్థులు ప్రిపేర్ అవుతుంటే పేపర్ లీక్ చేస్తు వారి జీవితాలతో ఈ ప్రభుత్వం వారు చెలగాటం ఆడుతున్నారు.

ఈ పరిక్ష పేపర్లు లీక్ చేయడం కారణంగా నిరుద్యోగుల భవితవ్యం అయోమయంలో పడుతుందని ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంది అంటూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జీ పోతుల సాయినాథ్ తెలుగు దేశం పార్టీ మండల కన్వినర్ పాలగిరి సిద్ద, కురబలకోట మండల కన్వీనర్ వైజి సురేంద్ర ,తంబళ్లపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు చిన్న కృష్ణ , మాజీ జెడ్పీటీసీ కువైట్ శంకర్, తెలుగు దేశం జనసేన పార్టీల మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జపాన్‌లో ఆర్ఆర్ఆర్ క్రేజ్

ఒక్క నిమిషంలోనే హౌస్‌ఫుల్




రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆర్ ఆర్ఆర్' సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఇది రికార్డు లు సాధించింది. తాజాగా దీనికి సంబం ధించిన ఓక్రేజీన్యూస్‌ను చిత్రబృందం వెల్ల డించింది. జపాన్‌లో ఈ సినిమా రిలీజై ఏడాదిన్నర అయినా క్రేజ్ ఏ మాత్రం తగ్గ లేదు. ఇప్పటికీ హౌస్‌ఫుల్ బోర్డులు దర్శ నమిస్తున్నాయి. ఈ విషయాన్ని తెలుపుతూ 'ఆర్ఆర్ఆర్' తన అధికారిక సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టింది. మార్చి 18న ఈ సినిమాను వీక్షించేందుకు రాజమౌళి జపా న్ వెళ్లనున్నారు. ఈవిషయం తెలియడం తో అక్కడి ప్రేక్షకులు ఆయనతో కలిసి చిత్రాన్ని చూసేం దుకు ఆసక్తిగా ఉన్నారు. దీంతో వేలాది మంది టికెట్స్ కొనుగోలు చేసేందుకు యత్నించారు. ఫలితంగా బుధవారం రాత్రి టికెట్స్ బుకింగ్ ఓపెన్ చేయగా... ఒక్క నిమిషంలోనే హౌస్‌ఫుల్ అయింది. దీనిపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్ క్రేజ్ ఇది, 'రాజమౌళి మన తెలుగు సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లారు' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

పాన్‌ఇండియా స్థాయిలోభారీవసూళ్లు రాబట్టిన 'ఆర్ఆర్ఆర్' విదేశాల్లోనూ రికా ర్డులు తిరగరాసింది. ఈ చిత్రం జపాన్‌లో గతేడాది అక్టోబరు 1న విడుదలైంది. 44 నగరాల్లో 209 థియేటర్లు, 31 ఐమాక్స్ తెరలపై ప్రదర్శించారు. 34 రోజుల్లోనే అత్యధిక కలెక్షన్లు రాబట్టి 300 మిలియన్ జపాన్ యెన్‌ల క్లబ్‌లో చేరింది. మన రూపాయల్లో చెప్పాలంటేదాదాపు రూ.18 కోట్లు. ఈక్లబ్‌లో అత్యంత వేగంగా చేరిన తొలి భారతీయ సినిమాగా నిలిచి చరిత్ర సృష్టించింది. ఈచిత్రంలోని నాటు నాటు. ..' బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఉత్తమ పాటగా ఆస్కార్ అవార్డును సొం తం చేసుకుని ఎంతో మంది తెలుగు సినీ ప్రేయుల కలను నెరవేర్చింది.

# కేంద్రం సంచలన నిర్ణయం.. 18 ఓటీటీలు బ్యాన్

కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రముఖం గా చలామణిలో ఉన్న దాదాపు18 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లను, సోషల్ మీడియాలను నిషేదిస్తూ వాటిపై చర్యలు తీసుకోవాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. ఈ మేర కు కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించారు. అయితే గతంలోనే అశ్లీల వైబ్‌సైట్లను బ్యాన్ చేసిన ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయంతో ఆ పరిశ్రమపై భారీ దెబ్బే తగలనుంది.

దీంతో ఉన్నఫలంగా Uncut Adda, Prime Play, Nuefliks, X Prime, Dream Films, Neon X VIP, MoodX, Tri Flicks, Xtramood, Chikooflix, Hot Shots VIP, Mojflix, Besharams, Voov, Fugi, Rabbit, Yessma, Hunters వంటి 18 ఓటీటీ సంస్థలతో పాటు వీటికి లింకై ఉన్న 19 వెబ్‌సైట్లు, 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా అకౌంట్లను కూడా బ్లాక్‌లిస్టులో చేర్చుతూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గురువారం నిర్ణయం తీసుకుంది.




## ఎవరైనా నలుగురు పెద్ద మనుషులు 'గామి' గురించి మాట్లాడాలి

- విష్వక్సేన్

ఇటీవల విడుదలై సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్న చిత్రం

విష్వక్సేన్, చాందిని చౌదరి జంటగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో చిత్రం



విలక్షణమైన కథాంశంతో యువనటుడు విష్వక్సేన్ ప్రధాన పాత్రలో వచ్చిన గామి చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా గురించి ఓ ప్రెస్‌మీట్‌లో విష్వక్సేన్ మాట్లాడుతూ, ఇది తెలుగు సినిమా అని, ఎవరైనా నలుగురు పెద్ద మనుషులు ఈ సినిమాను చూడాలని, వారు ఈ సినిమా గురించి మాట్లాడాలని కోరారు. తద్వారా సినిమాకు ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగులో ఇలాంటి కథతో ఇప్పటి వరకు సినిమాలు రాలేదని గర్వంగా చెప్పగలనని విష్వక్సేన్ అన్నారు. మరో 20 ఏళ్ల తర్వాత కూడా తెలుగులో ఇలాం టి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పుకో గలిగిన సినిమా గామి అని పేర్కొన్నారు. తానేమీ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మాట్లాడడంలేదని, సినిమా విడుదలైన నాలుగు రోజుల తర్వాత మాట్లాడుతున్నా నని స్పష్టం చేశారు. మేం ఏఉద్దేశంతో ఈ సినిమా చేశామో అందరూ అర్థం చేసు కోవాలని విష్వక్సేన్ విజ్ఞప్తి చేశారు. గామి చిత్రం ఎందుకు ఇంతమందికి నచ్చిందో ఓసారి ఆలోచించాలని అన్నారు. కొందరు ఈ సినిమా అర్థం కావడంలేదని అంటు న్నారని, అలాంటి వాళ్లు కొంచెం శ్రద్ధగా సినిమా చూస్తే అర్థమవుతుందని వ్యాఖ్యా నించారు. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో వచ్చిన గామి చిత్రంలో విష్వక్సేన్ ఓఅఘో రా పాత్ర పోషించారు. డాక్టర్ జాహ్నవిగా చాందిని చౌదరి కీలకపాత్ర పోషించారు.

## పంత్ ముమ్మర ప్రాక్టీస్




విశాఖ: టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఐపీఎల్ 2024 కోసం సిద్ధమవుతున్నాడు. రోడ్డు ప్రమాదం కారణంగా అయిన గాయాల నుంచి పూర్తిగా కోలుకున్న పంత్ మళ్లీ బ్యాటు పట్టుకుని మైదానంలోకి దిగాడు. ఐపీఎల్ లో ఆడడానికి పంత్‌కు బీసీసీఐ నుంచి కూడా ఫిట్‌నెస్ క్లియ రెన్స్ సర్టిఫికెట్ వచ్చింది. దీంతో ఇప్పటికే ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడు. రానున్న ఐపీఎల్ సీజన్‌తో తన ఢిల్లీ క్యాపి టల్స్ జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకి కెప్టెన్‌గా కూడా పంతే వ్యవహరించనున్నాడు. ఈ సారి ఐపీఎల్‌ను బీసీసీఐ రెండు దశలుగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి దశ మ్యాచ్‌లకు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తమ హోంగ్రౌండ్‌గా విశాఖను ఎంచుకుంది. దీంతో ఢిల్లీ జట్టులోని ఆటగాళ్లంతా ఇప్పటికే విశాఖ స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ మొదలుపెట్టారు.

ఈ క్రమంలోనే ప్రాక్టీస్‌లో నెట్స్‌లో పంత్ శ్రమిస్తున్నాడు. ప్రాక్టీస్‌లో పంత్ సిక్సులమీద సిక్సులు బాదాడు. పంత్ సిక్సు లకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 26 ఏళ్ల రిషబ్ పంత్‌తోపాటు ఢిల్లీ జట్టు లో ఆస్ట్రేలియాకు చెందిన డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. కాగా గతేడాది ఢిల్లీ జట్టులో పంత్ లేనిలోటు స్పష్టంగా కనిపించింది. 14 మ్యాచ్‌ల్లో 5 మాత్రమే గెలిచిన ఢిల్లీ పాయింట్ల పట్టికలో ఏకంగా 9వ స్థానంలో నిలిచింది. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 98మ్యాచ్ లాడి న పంత్ దాదాపు 35 సగటుతో 2,838 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 15 హాఫ్ సెంచరీలున్నాయి. కాగా ఈ ఐపీఎల్‌లో పంత్ సత్తా చాటితే జూన్‌లో జరిగే టీ20 ప్రపంచకప్‌నకు ఎంపికయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.

## ముంబై ఖాతాలో 42వ రంజీ ట్రోఫీ టైటిల్

- *విదర్భపై 169 పరుగుల తేడాతో ఘన విజయం*
- *ముంబై: 224 (తొలి ఇన్నింగ్స్), 418 (రెండో ఇన్నింగ్స్ )*
- *విదర్భ: 105 (తొలి ఇన్నింగ్స్), 368 (రెండో ఇన్నింగ్స్ )*
- *రంజీ ట్రోఫీ గెలిచిన 26వ ముంబై కెప్టెన్‌గా అజింక్యా రహానే*

ముంబై జట్టు 42వ సారి రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది. వాంఖడే స్టేడియంలో విదర్భతో జరిగిన ఫైనల్‌లో 169 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 224 పరుగులు చేయగా, విదర్భ 105 పరుగులకే చాపచుట్టేసింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 418 పరు గుల భారీ స్కోర్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో 119 పరుగుల ఆధిక్యాన్ని కలుపు కొని విదర్భ ముందు 538 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.

ఈ భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 368 పరు గులకే ఆలౌట్ అయింది. దీంతో ముంబై 169 పరుగుల తేడాతో ఘన విజ యం సాధించింది. అలాగే ముంబై తన ఖాతాలో 42వ రంజీ ట్రోఫీ టైటిల్‌ను వేసు కుంది. రంజీ ట్రోఫీ గెలిచిన 26వ ముంబై కెప్టెన్‌గా అజింక్యా రహానే నిలిచాడు. అతని కంటే ముందు 25మంది కెప్టెన్లు ముంబైకి 41 టైటిల్స్ అందించారు.

ఈ టోర్నీలో చివరి రౌండ్ వరకు విదర్భ ముంబయికి గట్టి పోటీ ఇచ్చినా కూడా గెలవలేక పోయింది. విదర్భ తరఫున కెప్టెన్ అక్షయ్‌వాద్కర్ సెంచరీ ఇన్ని ంగ్స్ ఆడాడు. కాగా హర్ష్ దూబే 65పరుగులు చేశాడు. కానీ జట్టును గెలిపిం చలేకపోయాడు. దీంతో రంజీ ట్రోఫీ ఫైనల్లో ముంబై 42వ సారి విజేతగా నిలి చింది. అయితే ఛాంపియన్‌గా నిలవాలంటే జట్టు మరో 290పరుగులు చేయాల్సి ఉండగా, తనుష్ కోటియన్ అక్షయ్‌ను ఎల్‌బీడబ్ల్యూగా అవుట్ చేయటంతో ఐదో రోజు ముంబై మళ్లీ మ్యాచ్‌ను తన చేతిలోకి తీసుకుంది. ఆ క్రమంలో తనుష్ కోటియన్ 4, తుషార్ దేశ్‌పాండే 2, ముషీర్‌ఖాన్ 2 వికెట్లు పడగొట్టి అద్భుతంగా బౌలింగ్ చేశారు. తన చివరి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ ఆడిన ముంబై పేసర్ ధావల్ కులకర్ణి, ఉమేష్ యాదవ్‌ను క్లీన్ బౌల్డ్ చేసి దేశవాళీ క్రికెట్‌లో అతని రిటైర్మెం ట్‌ను మరోసారి గుర్తుండిపోయేలా చేశాడు. రంజీల్లో ముంబైకి ఇది 42వ టైటిల్ కావడం విశేషం. రంజీ ట్రోఫీని అత్యధిక సార్లు గెలుచుకున్న జట్టు కూడా ముంబైనే. ఎనిమిది సార్లు టైటిల్ గెలిచిన కర్ణాటక రెండో స్థానంలో ఉంది.

## మరో సీజన్‌కు రోహిత్‌నే కెప్టెన్‌గా కొనసాగించాల్సింది: యువీ

మరో వారం రోజుల్లో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభ కానుంది. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ తీసుకున్న ఒక నిర్ణయం సంచలనంగా మారింది. అదే.. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించి హార్దిక్ పాండ్యాకు ఆ బాధ్యతలు అప్ప గించడం. దీనిపై క్రికెట్ అభిమానులు కూడా పెదవి విరిచారు. అయితే, ముంబై యాజమాన్యం మాత్రం జట్టు భవిష్యత్ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇదిలాఉంటే.. ముంబై నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తాజాగా స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు. రోహిత్ శర్మను సారథిగా తొలగించడం అనేది ముంబై తీసుకున్న చాలా పెద్ద నిర్ణయం అని పేర్కొన్నాడు. అయితే, ఇంకా ఒక సీజన్ రోహిత్‌ను కెప్టెన్‌గా కొనసాగించి, హార్దిక్ పాండ్యాకు వైస్ కెప్టెన్సీ ఇస్తే బాగుంటుందన్నాడు.

ఇంకా యువీ మాట్లాడుతూ.. "ముంబైకి రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఐదుసార్లు టైటిల్ అందించాడు. అలాంటి సారథిని ముంబై యాజమాన్యం తొలగించడం నిజంగా చాలా పెద్ద నిర్ణయం. నా అభిప్రాయం ప్రకారం రోహిత్‌ను మరో సీజన్ సారథిగా కొనసాగిస్తే బాగుంటుంది. అతనికి డిప్యూటీగా హార్దిక్ పాండ్యాను నియమించాలి. ఆ తర్వాత జట్టు ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి" అని యువరాజ్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం రోహిత్.. టీమిండియాకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. అలాగే చాలా మంచిగా కూడా ఆడుతున్నాడు. రాబోయే టీ20 వరల్డ్ కప్‌లోనూ భారత్ అతని కెప్టెన్సీలోనే బరిలోకి దిగనుంది. ఈ విషయాలను ముంబై ఒకసారి ఆలోచించి ఉంటే బాగుండేది. ఏదేమైనా ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయం చాలా కీలకమైనది" అని యువీ తెలిపాడు. అదే సమయంలో హార్దిక్ పాండ్యాకు కూడా చాలా నైపుణ్యం ఉందన్నాడు. గుజరాత్‌ను తన కెప్టెన్సీలోనే రెండుసార్లు ఫైనల్‌కు చేర్చి, ఒకసారి టైటిల్ కూడా అందించాడని యువరాజ్ గుర్తు చేశాడు. కానీ, ఐదుసార్లు ఛాంపియన్ అయినా ముంబైను నడిపించడం పాండ్యాకు అంత ఈజీ కాకపోవచ్చని అభిప్రాయపడ్డాడు.

## లండన్ నుంచి స్వదేశానికి పయనమైన మహ్మద్ షమీ

- *వన్డే వరల్డ్‌కప్‌లో షమీకి చీలమండ గాయం - ఇటీవలే లండన్‌లో సర్జరీ*
- *ఇండియాకి తిరిగి వస్తున్నట్లు విమానంలోని ఫొటోలను ట్వీట్ చేసిన షమీ*

లండన్‌లో చీలమండ గాయానికి సర్జరీ చేయించుకున్న భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ తిరిగి స్వదేశానికి బయల్దేరాడు. సర్జరీ విజయవంతంగా పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వస్తున్నట్లు షమీ ట్వీట్ చేశాడు. ఈ సందర్భంగా విమానంలో దిగిన ఫొటోలను అతడు తన ట్వీట్‌కు జోడించాడు. "తదుపరి అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నా. మీ మద్దతు, ప్రేమకు ధన్య వాదాలు" అని షమీ తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. దీంతో క్రికెట్ అభిమానులు అతడు త్వరగా కోలుకోవాలని కోరుతూ.. 'గెట్ వెల్ సూన్' అంటూ కామెంట్లు పెడుతున్నారు.

కాగా, షమీ గతేడాది స్వదేశంలో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అతడు క్రికెట్‌కు దూరంగా ఉంటున్నాడు. మరో వారం రోజుల్లో ప్రారం భం కానున్న ఐపీఎల్ 17వ సీజన్‌లో కూడా ఆడడం లేద ని ఇటీవలే బీసీసీఐ ప్రకటిం చింది. తిరిగి ఈఏడాది సెప్టెం బర్‌లో స్వదేశంలో బంగ్లాదేశ్ తోజరిగే సిరీస్‌కు షమీ అందు బాటులో ఉంటాడని బీసీసీఐ సెక్రటరీ జై షా వెల్లడించారు.



# జమిలి ఎన్నికలపై రాష్ట్రపతికి నివేదిక



## - 32 పార్టీల మద్దతు

**ఢిల్లీ:** 'ఒకే దేశం... ఒకే ఎన్నికలు' పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. ఈ ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించింది. జమిలి ఎన్నికలకు కోవింద్ కమిటీ రెండంచెల విధానాన్ని సూచించింది. తొలుత, లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో పోలింగ్ నిర్వహించాలని పేర్కొంది. ఆ తర్వాత 100 రోజులకు మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఎన్నికలు జరపాలని నివేదికలో తెలిపింది. ఇందుకోసం రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ సూచించింది. ఇక్క మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని తెలిపింది. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. 47 రాజకీయ పార్టీలు దీనిపై తమ అభిప్రాయాలు తెలిపాయి. ఇందులో 32 జమిలికి మద్దతిచ్చాయి. ప్రజల నుంచి కూడా కమిటీ సలహాలు, సూచనలు కోరగా... 21,558 స్పందనలు వచ్చాయి. వీరిలో 80శాతం మంది ఏకకాల ఎన్నికలను సమర్థించారు. ఇవన్నీ అధ్యయనం చేసిన అనంతరం కమిటీ నివేదిక రూపొందించింది. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు... 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది.

**సిద్ధమవుతున్న లా కమిషన్ నివేదిక**

ఒకే దేశం...ఒకే ఎన్నిక అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.

## కొత్త ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్‌కుమార్, సుఖ్‌బీర్ సంధు





**న్యూఢిల్లీ:** బ్యూరోక్రాట్‌లు జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సంధును ఎన్నికల కమిషనర్‌లుగా ఎంపిక చేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి తెలిపారు. జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సంధు 1988 బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు. పంజాబ్‌కు చెందిన సంధు ఉత్తరాఖండ్ ఐఏఎస్ కేడర్‌కు చెందినవారు. జ్ఞానేష్ కుమార్ కేరళ కేడర్‌కు చెందినవారు. సంధు గతంలో ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శిగా, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌తో సహా పలు కీలక ప్రభుత్వ పదవులు చేపట్టారు. జ్ఞానేష్ కుమార్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతోపాటు అమిత్ షా నేతృత్వంలోని సహకార మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా పనిచేశారు.

కాగా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ఉన్నత స్థాయి సెలక్షన్ బోర్డు గురువారం ఉదయం సమావేశమైంది. కమిటీ సభ్యులలో ఒకరైన అధిర్ రంజన్ చౌదరి ఈ సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడారు. బుధవారం రాత్రి పరిశీలన కోసం తనకు 212 పేర్లు ఇచ్చారని ఆయన తెలిపారు. సమావేశానికి ముందు ఆరుగురితో కూడిన షార్ట్‌లిస్ట్ పేర్లను తనకు ఇచ్చారని చెప్పారు. 'మెజారిటీ వారికి ఉంది. కాబట్టి వారు తమకు కావలసిన అభ్యర్థులను ఎంచుకున్నారు' అని వ్యాఖ్యానించారు. అలాగే ఎంపిక విధానాన్ని తాను ప్రశ్నించానని, దీనిపై అసంతృప్తి లేఖ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

## బీజేపీకి 17...జెడి(యు)కు 16
## బీహార్‌లో కుదిరిన ఎన్డీయే సీట్ల సర్దుబాటు



**పాట్నా:** బీహార్‌లో బీజేపీ డామినేషన్ కనిపిస్తున్నది. మొత్తం 40 ఎంపీ స్థానాలకుగాను అత్యధికంగా 17 ఎంపీ స్థానాల్లో బీజేపీ పోటీ చేయనున్నది. తిరిగి ఎన్డీయే కూటమిలో చేరిన సీఎం నితీశ్ కుమార్‌కు చెందిన జేడీ(యూ) గతంలో 17 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 16 స్థానాల్లో పోటీకి పరిమితమైంది. లోక్ జనశక్తి పార్టీ(ఎల్జేపీ)కి చెందిన చిరాగ్ పాశ్వాన్‌కు ఐదు సీట్లు, ఉపేంద్ర కుష్వాహా, జితన్ రామ్ మాంఝీకి చెందిన పార్టీలకు ఒక్కో సీటు కేటాయించారు. కాగా, ఎల్జేపీ నేత చిరాగ్ పాశ్వాన్, బీజేపీ మధ్య సుదీర్ఘ ప్రతిష్టంభనకు దారి తీసింది. బీజేపీ తొలుత ఎల్జేపీకి ఆరు సీట్లు కేటాయిస్తామని చెప్పింది. అయితే ప్రతిపక్ష కూటమి 'ఇండియా' ఎల్జేపీకి ఎనిమిది సీట్లు ఆఫర్ చేసింది. 2019లో బీహార్‌లో ఆ పార్టీ గెలిచిన ఆరు స్థానాలతోపాటు పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లో మరో రెండు స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది.మరోవైపు బీజేపీకి బద్ధుడైన చిరాగ్ పాశ్వాన్ చివరకు ఐదు స్థానాలతో సరిపెట్టుకున్నాడు. బాబాయ్ పశుపతి పరాస్‌కు తన కోటా నుంచి సీటు ఇవ్వలేనని ఆయనతో సమావేశం తర్వాత వెల్లడించాడు.

## మాజీ సీఎంపై స్టాలిన్ పరువు నష్టం దావా



**చెన్నై:** ఇటీవల భారీ మాదక ద్రవ్యాల రాకెట్ బయటపడిన సంగతి తెలిసిందే. దీనిలో సినీ నిర్మాత, డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాదిక్ పేరు వెలుగులోకి రావడం తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై అన్నాడీఎంకే, భాజపా నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ కేసులో తనకు సంబంధాలున్నాయంటూ విపక్ష పార్టీలు చేస్తోన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైపై పరువునష్టం దావా వేశారు. రాజకీయ శత్రుత్వంతో, ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేశారంటూ ఆ దావాలో పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ద్వారా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించిన సంగతి తెలిసిందే. ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత జాఫర్ సాదిక్ కీలకపాత్ర పోషించినట్లు సమాచారం. సాదిక్ డీఎంకే పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగానికి చెందిన ఆఫీస్ బేరర్. ఇటీవల బయటపడిన భారీ డ్రగ్ రాకెట్‌లో కీలక పాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. అతడు క్రమశిక్షణను ఉల్లంఘించి చెడ్డపేరు తీసుకొచ్చినట్లు డీఎంకే పేర్కొంది. జాఫర్‌ను ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎన్‌ఆర్‌ఐ విభాగం పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

## ఎన్నికల వేళ నిధుల కొరత

### - ఖాతాలను స్తంభింపజేశారన్న మల్లిఖార్జున ఖర్గే



**ఢిల్లీ:** తమ దగ్గర డబ్బు లేదని, తీవ్రస్థాయిలో నిధుల కొరతను ఎదుర్కొంటున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ బ్యాంకు ఖాతాలను భాజపా నేతృత్వంలోని ఎన్డీయే స్తంభింపజేసిందని ఆరోపించారు. ఆ ఖాతాల్లో ప్రజలు విరాళంగా ఇచ్చిన సొమ్ము ఉందని వెల్లడించారు. "అదంతా మీరు విరాళంగా ఇచ్చిన పార్టీ సొమ్ము. వారు దానిని ఫ్రీజ్ చేశారు. ఇప్పుడు ఖర్చు పెట్టడానికి డబ్బులేదు. వారు(భాజపా) మాత్రం ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన దాతల వివరాలు బయట పెట్టడానికి వెనకాడుతున్నారు' అని భాజపాపై ఖర్గే విమర్శలు చేశారు.

దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలంతా కలిసికట్టుగా రావాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని కార్యకర్తలను కోరారు. రూ.100 కోట్ల ఆదాయపు పన్ను బకాయి వివాదంలో కాంగ్రెస్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఈ మొత్తం వసూలుకు ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసుపై స్టే విధించడానికి ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఐటీఏటీ) నిరాకరించింది. దానిలో జోక్యం చేసుకునేందుకు దిల్లీ హైకోర్టు కూడా అంగీకరించలేదు. ఈ క్రమంలోనే ఖర్గే స్పందన వచ్చింది.

2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం... పన్ను రికవరీ నిమిత్తం ఇటీవల పార్టీకి నోటీసులు జారీ చేసింది. ఆ మదింపు సంవత్సరానికి పార్టీ చెల్లించాల్సిన వాస్తవ పన్ను డిమాండ్ రూ.102 కోట్లు కాగా... వడ్డీతో కలిపి అది రూ.135.6 కోట్లకు పెరిగింది. ఇందులో రూ.65.94 కోట్లను ఇటీవల ఐటీ అధికారులు రికవరీ చేసుకున్నారు. ఈ క్రమంలోనే తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నోటీసులపై స్టే విధించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్, ఆ తర్వాత దిల్లీ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.

## 18 ఓటీటీలపై కేంద్రం నిషేధం కొరడా

### - అశ్లీ కంటెంట్‌ను ప్రసారం చేయడమే కారణం

**ఢిల్లీ:** అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఆన్‌లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, 18 వెబ్‌సైట్‌లు, 10 యాప్‌లు, 51 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్‌లో ఏడు గూగుల్ ప్లేస్టోర్‌లోవి కాగా, మూడు యాపిల్ యాప్‌స్టోర్‌లోనివిగా గుర్తించారు. సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్‌బుక్‌లో 12, ఇన్‌స్టాగ్రామ్‌లో 17, ఎక్స్‌లో 16, యూట్యూబ్‌లో 12 ఉన్నట్లు తెలిపింది. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఓటీటీ వేదికలు అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఓటీటీలకు కోటికిపైగా డౌన్‌లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్‌కు సంబంధించిన ట్రెలర్, దృశ్యాలు, వెబ్‌లింక్‌లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు.

భారత్‌లో ఓటీటీ పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్‌సిరీస్‌లకు ఓటీటీ అవార్డులను ప్రవేశపెట్టామన్నారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటలో పేర్కొన్నారు. నిషేధించిన ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో డ్రీమ్‌ఫిల్మ్స్, వూవీ, యేస్మా, అన్‌కట్ అడ్డా, ట్రీఫ్లిక్స్, ఎక్స్ ప్రైమ్, నియోన్ ఎక్స్ విఐపి, బేషరమ్స్, హంటర్స్, రాబిట్, ఎక్స్‌ట్రా మూడ్, న్యూఫ్లిక్స్, మూడ్‌ఎక్స్, మోజ్‌ఫ్లిక్స్, హాట్ షాట్స్ విఐపి, ఫూగి, చీకోఫ్లిక్స్, ప్రైమ్ ప్లే ఉన్నాయి.




#APPSCscamExposed